గురువారం 11.06.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 50 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00



'జగన్ అండ్ కో'కు మంత్రి నారా లోకేష్ అంటే భయం. అందుకే ఆయనను టార్గెట్‌గా చేసుకుని ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. డీఎస్సీ విషయంలో వైసీపీ విషప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టారు. వైసీపీ తాను తీసిన గోతిలో తానే పడింది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**

# ప్రజల సేవే నా పరమ ధర్మం






## సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశం అదృష్టంగా భావిస్తున్నా : ప్రధాని మోదీ

## చరిత్ర సృష్టించిన క్షణంలో భావోద్వేగానికి గురైన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : ఎన్నికల ద్వారా ప్రజల మద్దతుతో వరుసగా అత్యధిక కాలం నిరంతరాయంగా దేశ ప్రధానిగా కొనసాగిన నేతగా ఘనత సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఈ మైలురాయి తన జీవితంలో మరపురాని ఘట్టమని పేర్కొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ స్థాయిలో సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని తాను ఎప్పుడూ ఊహించలేదన్నారు.

దేశానికి ఇంత సుదీర్ఘకాలం సేవ చేసే అవకాశం లభిస్తుందని తాను ఎప్పుడూ ఊహించలేదని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ అవకాశం వచ్చిందని, తన దృష్టిలో ప్రజలే దేవుని స్వరూపమని పేర్కొన్నారు. దేశ సేవను ఒక బాధ్యతగా, ఆధ్యాత్మిక సాధనగా భావిస్తున్నానని తెలిపారు.

**4,399 రోజుల పాలనతో కొత్త రికార్డు :** 1952లో తొలి సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రధానిగా ఎన్నికైన జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజుల పాటు నిరంతరాయంగా ప్రధానిగా కొనసాగారు. 2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ ఆ రికార్డును అధిగమించారు.

2019, 2024 ఎన్నికల్లోనూ ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన మోదీ.. వరుసగా మూడు సార్లు ప్రధానిగా కొనసాగుతున్న నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సుదీర్ఘకాలం ప్రధానిగా పనిచేసినప్పటికీ, ఆమె పదవీకాలం వరుసగా సాగలేదు.

**దేశాభివృద్ధే ఎన్డీఏ లక్ష్యం :** ఎన్డీఏ సమావేశంలో మోదీ మాట్లాడుతూ కూటమి లక్ష్యం కేవలం అధికారం కాదని, దేశ ప్రయోజనాలే ప్రధానమని స్పష్టం చేశారు. దేశంలో అభివృద్ధి, సుపరిపాలనకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

మౌలిక వసతుల రంగంలో రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధి వేగవంతమైందని చెప్పారు. ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకున్నామని, దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

ఆర్టికల్ 370 రద్దు, సరిహద్దు భద్రత బలోపేతం, నక్సలిజం నియంత్రణ వంటి చర్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**పేదల అభ్యున్నతికి కృషి :** దేశంలో పేదరికం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని మోదీ తెలిపారు. పేదల నుంచి మధ్యతరగతిలోకి వచ్చిన ప్రజలు తిరిగి వెనుకబడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులు నిరంతరం పనిచేయాలని సూచించారు. మిగతా 2లో...



## మోదీ పాలనకు 12 ఏళ్లు.. భారత రాజకీయాల్లో కొత్త అధ్యాయం

- 12 ఏళ్ల ప్రధానిగా పూర్తి.. నెహ్రూ రికార్డును అధిగమించిన మైలురాయి
- ప్రధానిగా అత్యధిక కాలం.. మోదీకి అరుదైన ఘనత
- దేశ అభివృద్ధి దిశను మార్చిన 12 ఏళ్ల పాలన
- ప్రజల మద్దతుతో సుదీర్ఘ పాలన రికార్డు మోదీ సొంతం

న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : భారత రాజకీయ చరిత్రలో జూన్ 10 ఒక కీలక రోజుగా నిలిచింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్రంలో బాధ్యతలు చేపట్టి 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారు. అదే సమయంలో దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న ఎన్నికైన ప్రధానిగా సుదీర్ఘ కాలం కొనసాగిన రికార్డును అధిగమించారు.

2014 మే 26న తొలిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ.. 2019లో రెండోసారి, 2024లో మూడోసారి ప్రజల తీర్పుతో అధికారంలోకి వచ్చారు. వరుసగా మూడు ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందిన నాయకుడిగా భారత రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించారు. మిగతా 2లో...

## ప్రజలకు అత్యాధునిక ప్రభుత్వ వైద్య సేవలు



- ఏఐతో డయాబెటిక్ కంటి సమస్యల గుర్తింపు
- ఫండస్ కెమెరాల ఇమేజ్‌ల ఆధారంగా 'రెటినోపతి'పై స్పష్టత
- గుంటూరు, కర్నూలు, విశాఖలోని ప్రభుత్వాసుపత్రుల్లో ప్రయోగాత్మకంగా పరిశీలన

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ప్రభుత్వ వైద్య సేవల్లో ఏఐ (కృత్రిమ మేధస్సు) వినియోగాన్ని కూటమి ప్రభుత్వం క్రమంగా పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే మధుమేహంతో కంటి చూపు సమస్యలు (రెటినోపతి) కలిగిన వారికి తగిన సమయంలో చికిత్స అందించడంలో ఏఐ వినియోగాన్ని ప్రయోగాత్మకంగా గుంటూరు, కర్నూలు, విశాఖలోని ప్రభుత్వాసుపత్రుల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఫండస్ కెమెరాల ద్వారా తీసే ఇమేజ్ ను పరిశీలించి, రెటినోపతి సమస్య ఎంత తీవ్రంగా ఉంది? వైద్యులను సంప్రదించాలా? వద్దా? అన్నదానిపై ఏఐ స్పష్టత ఇస్తుంది. ప్రస్తుతం వైద్యులు అందుబాటులో ఉన్నచోట మాత్రమే ఫండస్ కెమెరాలు ఉన్నాయి. ఏఐ సేవల రాకతో ఫండస్ కెమెరాలు, ఆప్టోమెట్రిస్ట్ (టెక్నిషియన్)లను అందుబాటులోనికి తీసుకువస్తే సరిపోతుంది. రెటినోపతి సమస్యలు గుర్తించడంలో వైద్యుల కొరతను అధిగమించేందుకు ఏఐ సాయపడుతుంది. ఇప్పటికే నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాల గుర్తింపునకు ప్రత్యేకంగా రూపొందించిన య పన్ను ఉపయోగించడంపై ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు ద్వారా పరీక్షలు చేస్తోంది ఇటీవల మెడ్‌టెక్ ఛాలెంజ్ ద్వారా 18 ఆసుపత్రుల్లో 18 అంకుర సంస్థలు వైద్య సేవలు అందించింది. ఇదే క్రమంలో కంటి వైద్యంలోనూ ఏఐ సేవలను వినియోగించేందుకు వీలుగా పైలట్ ప్రాజెక్టు కింద మూడు ఆసుపత్రుల్లో కంటి పరీక్షలు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

**ప్రస్తుతం :** ప్రస్తుతం ఫండస్ కెమెరాలు ఉన్నచోట్ల మాత్రమే ఇమేజ్ ఆధారంగా మిగతా 2లో...



## దేశ ప్రగతే మోదీ ధ్యేయం

- దేశాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు ప్రధాని మోదీ
- ఎన్డీఏ ఏర్పడింది దేశం కోసం.. అధికారం కోసం కాదు : సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : దేశాభివృద్ధి కోసం నిరంతరం తపించే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచ దేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడంలో మోదీ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు కొనియాడారు. దేశ అభివృద్ధితో పాటు రాష్ట్రాల అభ్యున్నతికి కూడా మిగతా 2లో...

## స్టడీ సర్కిళ్లతో ఉద్యోగాల బాట



- డీఎస్సీలో పలువురు నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టులు
- గురుకులాలు, హాస్టళ్ల అభివృద్ధికి భారీగా నిధులు
- విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం : మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

2 లో

## విశాఖ ఉక్కును రెండు సార్లు కాపాడింది మేమే



- స్టీల్ ప్లాంట్‌పై జగన్ వైఖరికి సమాధానం చెప్పాలి : మంత్రి నారా లోకేష్

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు తమ ప్రభుత్వం రెండు సార్లు కీలకంగా వ్యవహరించిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. స్టీల్ ప్లాంట్ అంశంపై స్పందించిన ఆయన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను బలహీనపరిచి, అక్కడ రాజధాని నిర్మాణం పేరుతో భూములు పొందాలని జగన్ ప్రయత్నించారని లోకేష్ ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ వల్ల కాలుష్యం ఏర్పడుతోందంటూ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడే ప్రయత్నం చేశారని విమర్శించారు. మిగతా 2లో...

## అమరావతికి జీఐఐఎస్ రాక




- శాఖమూరులో 4 ఎకరాల భూమి కేటాయింపు
- సీఆర్డీఏతో అధికారిక ఒప్పందం
- ప్రపంచ స్థాయి విద్యా సదుపాయాలతో అంతర్జాతీయ పాఠశాల

2 లో



2లో

## ఉపాధి హామీ పథకం కింద ఏపీకి రూ.7,707 కోట్ల కేటాయింపు

- ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి పీవీఎన్ మాధవ్ కృతజ్ఞతలు

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : 'వీబీ జీ రామ్ జీ' ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,707.21 కోట్ల తాత్కాలిక కేటాయింపులు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యధిక నిధులు పొందిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పారదర్శక పాలన, పథకాల సమర్థవంతమైన అమలుపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.



## మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు

- అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఆమోదం
- కేంద్ర కేబినెట్ నిర్ణయంపై ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాజధాని అమరావతిలో సెంట్రల్ గవర్నమెంట్ జనరల్ పూల్ ఆఫీస్ అకామిడేషన్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మిగతా 2లో...

## అమరావతి అభివృద్ధికి మరో కీలక ముందడుగు



- రూ.2,534 కోట్లతో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగుల నివాస సముదాయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రెండేళ్ల నిరంతర ఫాలోఅప్ ఫలితం : కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : అమరావతి అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ రెండు ప్రాజెక్టులకు కలిపి రూ. 2,534 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. నిర్మాణ పనులను కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ (సీపీడబ్ల్యూడీ) చేపట్టనుందని వెల్లడించారు.

ఢిల్లీలోని ఏపీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ.. మిగతా 2లో...

## ఉత్తరాది, దక్షిణాది అనే భావన దేశానికి ప్రమాదకరం



- విభజన వాదానికి తావులేదు : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : ఉత్తరాది, దక్షిణాది అనే ప్రాంతీయ భావనలు పెరగడం దేశానికి ప్రమాదకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. సమస్యలు ఉంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడవచ్చని, అయితే ప్రాంతాల పేరుతో విభజన భావన పెంచడం సరికాదని పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ దేశంలోని 570కు పైగా మిగతా 2లో...

## భూగర్భ కేబులింగ్‌తో నిరంతర విద్యుత్



- ప్రాజెక్టుల నిర్మాణాలు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి
- విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశాలు

2 లో

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణాలను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉన్నతాధికారులను ఆదేశించారు.

# ప్రజల సేవే నా పరమ ధర్మం



(మొదటి పేజీ తరువాయి)

**వికసిత్ భారత్ దిశగా అడుగులు** : 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రధాని తెలిపారు. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, తయారీ రంగం, సాంకేతిక అభివృద్ధి వంటి రంగాల్లో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందన్నారు.

మోదీ రికార్డు సందర్భంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు అభినందనలు తెలిపారు. దేశ అభివృద్ధి, జాతీయ ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని నేతలు నిర్ణయించారు.

ప్రజల విశ్వాసంతో ఈ బాధ్యత తనకు దక్కిందని, ఒక ఎన్నికైన ప్రధానిగా నిరంతరాయంగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని మోదీ తెలిపారు. దేశ ప్రజలే తనకు దైవస్వరూపులని, వారి సంక్షేమం కోసం పనిచేయడమే తన జీవిత లక్ష్యమని స్పష్టం చేశారు.

రాజకీయ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నానని ప్రధాని అన్నారు. దేశ సేవను తాను కేవలం పాలనా బాధ్యతగా కాకుండా ఒక సాధనగా భావిస్తున్నానని పేర్కొన్నారు. భారత అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధనే తన నిరంతర ప్రయత్నమని మోదీ చెప్పారు.

## మోదీ పాలనకు 12 ఏళ్లు.. భారత రాజకీయాల్లో కొత్త అధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)

**నెహ్రూ తర్వాత కొత్త రికార్డు** : స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 1964 వరకు కొనసాగారు. ఎన్నికైన ప్రధానిగా ఆయన వరుస పదవీకాలం 4,398 రోజులుగా నమోదైంది.

నరేంద్ర మోదీ 2014 నుంచి నిరంతరాయంగా ప్రధానిగా కొనసాగుతూ ఈ రికార్డును అధిగమించారు. దీంతో ప్రజల ప్రత్యక్ష మద్దతుతో ఎన్నికై అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నేతగా ఆయన పేరు చరిత్రలో నిలిచింది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కూడా సుదీర్ఘకాలం ప్రధానిగా పనిచేసిన నాయకుల్లో ఒకరిగా ఉన్నారు.

**దేశ అభివృద్ధిలో కీలక నిర్ణయాలు** : మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో దేశంలో పలు రంగాల్లో మార్పులు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటోంది. డిజిటల్ చెల్లింపుల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, జీఎస్టీ అమలు, ప్రత్యక్ష లబ్ధి బదిలీ విధానం, రహదారులు, రైల్వే రంగాల విస్తరణ వంటి కార్యక్రమాలు ప్రధానంగా నిలిచాయి.

తయారీ రంగానికి ప్రోత్సాహం, స్టార్టప్ వ్యవస్థకు ఊతం, అంతరిక్ష రంగంలో పురోగతి, సెమీకండక్టర్ తయారీపై దృష్టి వంటి అంశాలు కూడా ఈ కాలంలో ప్రాధాన్యత పొందాయి. అంతర్జాతీయ వేదికలపై భారత్ పాత్ర పెరిగిందని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి.

**ముఖ్యమంత్రి నుంచి ప్రధానమంత్రి వరకు** : నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానం గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైంది. 2001 నుంచి 2014 వరకు గుజరాత్ సీఎంగా పనిచేసిన ఆయన అనంతరం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి పదవుల్లో కలిపి సుదీర్ఘ కాలం ప్రభుత్వాధినేతగా కొనసాగుతున్న నాయకుల్లో మోదీ ఒకరిగా నిలిచారు. ఈ క్రమంలో పలు రాజకీయ రికార్డులను అధిగమించారు.

**భారత రాజకీయాల్లో ప్రత్యేక అధ్యాయం** : ప్రజల మద్దతుతో వరుసగా మూడు సార్లు కేంద్రంలో అధికారంలో కొనసాగడం, ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం బాధ్యతలు నిర్వహించడం మోదీ రాజకీయ ప్రయాణంలో కీలక ఘట్టాలుగా నిలిచాయి.

స్వతంత్ర భారత రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాల్లో ఈ మైలురాయి ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## దేశ ప్రగతే మోదీ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయ కూటములు సాధారణంగా ఎన్నికల కోసం ఏర్పడతాయని, కానీ ఎన్డీఏ కూటమి దేశ ప్రయోజనాల కోసం ఏర్పడిందని చంద్రబాబు అన్నారు. అధికారం కోసం కాకుండా జాతీయ లక్ష్యాల సాధన కోసం ఎన్డీఏ ముందుకు సాగుతోందని చెప్పారు.

రాష్ట్రాల్లో ఎన్డీఏ సాధిస్తున్న వరుస విజయాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బిహార్, అస్సాం, పుదుచ్చేరిలో ప్రజలు ఎన్డీఏకు మద్దతు తెలిపారని, ఈ విజయాలు సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పుగా అభివర్ణించారు.

ప్రాచీన జ్ఞానం, డిజిటల్ పాలన, ఆవిష్కరణలు భారతదేశానికి ప్రధాన బలాలని చంద్రబాబు తెలిపారు. స్పష్టమైన విధానాలతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రతి భారతీయుడి మనోభావాలను అర్థం చేసుకుని పనిచేసే నాయకుడు మోదీ అని ప్రశంసించారు.

బలమైన నాయకత్వంతో ప్రపంచ వేదికపై భారత్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని, భవిష్యత్తులో దేశం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

## మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు



(మొదటి పేజీ తరువాయి)

ధన్యవాదాలు తెలిపారు.

అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రాతినిధ్యాన్ని మరింత పెంచేలా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని సీఎం పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలు, పర్యావరణ అనుకూల ప్రమాణాలతో కేంద్ర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ఆమోదం తెలపడం రాజధాని అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు.

రాజధాని అమరావతి భవిష్యత్ వృద్ధికి అవసరమైన పరిపాలనా మౌలిక వసతుల కల్పనలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంతంలోకి తీసుకురావడం ద్వారా పరిపాలన మరింత సులభతరం అవుతుందని తెలిపారు.

అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఈ నిర్ణయం నిదర్శనమని సీఎం అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం అందిస్తున్న చేయూతతో అమరావతి అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజలకు అత్యాధునిక ప్రభుత్వ వైద్య సేవలు



(మొదటి పేజీ తరువాయి)

రెటీనా కంటి వైద్యులు సదరు రోగుల కంటి చూపు పరిస్థితిని నిర్ధారించుకుని చికిత్స అందిస్తున్నారు. ఫండ్స్ కెమెరా లేకున్నా... డాక్టర్ లేకున్నా రెటినోపతి ట్రీట్మెంట్ జరగదు. అయితే కంటి వైద్యులు లేకున్నా ఫండస్ ఇమేజ్ ఆధారంగా ఏఐ ఇచ్చే రిపోర్టు ఆధారంగా అప్టోమేట్రిస్ట్ (స్క్రీనింగ్ చేసే వారు) తదుపరి చికిత్స అవసరం ఏ స్థాయిలో అవసరమో గుర్తించి, రోగులను అప్రమత్తం చేయడానికి వీలు ఏర్పడుతుంది. ఇప్పుడు ఈ అవకాశం లేనందున రెటినోపతి సమస్యలు ముదిరిన అనంతరం రోగులు వైద్యుల వద్దకు వెళ్లేసరికి, పరిస్థితులు చెయ్యి దాటిపోతున్నాయి. మధుమేహంతో ఉన్నవారిలో సగటున 20% మందిలో కంటి చూపు మందగించడం, నరం దెబ్బతినడం, రెటీనా పొర విడిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

గుంటూరులోని బోధనాసుపత్రికి నెలకు 3వేల మంది వస్తుండగా 15% నుంచి 20% మంది రెటినోపతి సమస్యలతో ఉంటున్నారని గుర్తించారు. ఈ పరిస్థితుల్లో ఏఐ ఆధారిత ఫండస్ కెమెరాలను ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులోనికి తెచ్చే కొద్దీ డయాబెటిక్ రేటినోపతి కేసులకు వైద్య సేవలు మెరుగుపడతాయి.

**ఎయిమ్స్ ల్లో ఉత్తమ ఫలితాలు - 45 వైద్య కళాశాలల్లో పరీక్షలు** : గుంటూరు జీజీహెచ్ బుధవారం మధుమేహ వ్యాధిగ్రస్తులను ఏఐ ద్వారా బుధవారం నుంచి పరీక్షించడం ప్రారంభించారు. ఇదేవిధంగా కర్నూలులోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఈ నెల 13న, విశాఖలోని ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఈ నెల 16న రోగులను పరీక్షించనున్నారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీ ఎయిమ్స్, ఎయిమ్స్-రిషికేశ్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి వాద్వాని (ఎన్జీఓ సంస్థ) 'మధునేత్ర' ఏఐ సొల్యూషన్ రూపొందించింది. ఈ రెండు సంస్థల్లో సుమారు 13వేల మంది రెటినోపతి సమస్యలు కలిగిన వారిని పరీక్షించారు. వీటి ఫలితాలు అనుసరించి ఎయిమ్స్-బీబీనగర్, ఎయిమ్స్ రాయ్పుర్లో ప్రస్తుతం మధుమేహ వ్యాధిగ్రస్తులను పరీక్షిస్తున్నారు. వీటితోపాటు దేశంలోని రాజస్థాన్, అసోం, చత్తీస్ ఘడ్, ఢిల్లీ, హర్యానా, మధ్యప్రదేశ్, మేఘాలయ, ఒడిశ్శా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, ఉత్తరాఖండ్, బీహార్, ఇతరచోట్ల కలిపి 45 ప్రభుత్వవైద్య కళాశాలల్లో ఏఐ ఆధారిత సేవలను 'వాద్వాని' అందిస్తోంది. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 3 చోట్ల మధుమేహ రోగులకు రెటినోపతి సమస్యలను పరీక్షించాలని నిర్ణయించింది. మూడునెలలపాటు వీటిల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మూడుచోట్ల కలిపి తొమిదివేల మంది రోగులను పరీ క్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇక్కడ రెటీనోపతి వైద్య నిపుణులు ఉన్నారు. వీరు ఏఐ సేవలు పరిశీలించి ఇచ్చే నివేదికలు అనుసరించి క టమి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది.

వాద్వాని సంస్థ 'మధునేత్ర' యాప్ లోనికి ఫండస్ కెమెరా ద్వారా తీసిన ఇమేజ్ ల ను అప్లోడ్ చేస్తే.. ఏఐ రెటినోపతి సదరు రోగులకు ఉందా? లేదా? నిర్ధారిస్తుంది. అలాగే ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తుంది. ఢిల్లీ ఎయిమ్స్, ఎయిమ్స్-రిషికేశ్ లో పరీక్షించిన 13వేల మంది రోగుల రెటినోపతి వివరాలతో ఏఐను 'ట్రైనింగ్' చేశారు. దీనికి అనుగుణంగా ఎవరైనా ఫండస్ కెమెరాల ద్వారా తీసిన ఇమేజ్ లను యాప్లోనికి అప్లోడ్ చేస్తే రెటినోపతి సమస్యల గురించి స్పష్టంగా తెలిసిపోతుంది. పైలట్ ప్రాజెక్ట్ లో వచ్చే అరుదైన కొత్త కేసుల వివరాలను కూడా ఏఐ కి అందిస్తారు.

# స్టడీ సర్కిళ్లతో ఉద్యోగాల బాట



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : కూటమి ప్రభుత్వం స్టడీ సర్కిళ్లను బలోపేతం చేయడంతో డీఎస్సీ ద్వారా పలువురు నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. అమరావతిలో బుధవారం ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లలో సాంఘిక సంక్షేమ శాఖలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని స్టడీ సర్కిళ్ల ద్వారా పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 340 మంది విద్యార్థులకు రూ. 2 కోట్లతో ఐఏఎస్ కోచింగ్ అందించామని, 200 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషలో శిక్షణ ఇచ్చి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టామని చెప్పారు.

రాష్ట్రంలోని 1,002 హాస్టళ్లలో 1.70 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం రూ. 916 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పదో తరగతిలో 85.32 శాతం, ఇంటర్మీడియట్‌లో 72.3 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. గురుకులాలు, హాస్టళ్లలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు.

రూ. 143 కోట్లతో 774 హాస్టళ్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని, ప్రతి హాస్టల్‌లో టాయిలెట్లు, శానిటేషన్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. 989 హాస్టళ్లలో రూ. 19 కోట్లతో ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 190 గురుకులాల్లో 2.06 లక్షల మంది విద్యార్థులకు రూ. 1,448 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఐఐటీ, నీట్‌లో గత ఏడాది 55 మంది ఎంపిక కాగా ఈ ఏడాది 127 మంది ఎంపికయ్యారని చెప్పారు. జేఈఈ అడ్వాన్స్‌లో 184 మంది అర్హత సాధించారని, ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లను 3 నుంచి 10కి పెంచామని తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి హాస్టల్‌లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామని, సైన్స్ ఫెయిర్లు, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు. హాస్టళ్లలో మెకనైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఎస్సీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ఎస్సీ కళాకారుల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, యడవల్లి, జి.కొండూరు ప్రాంతాల్లో లెదర్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఆటో డ్రైవర్లకు రూ. 106 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించామని, ఎస్సీ మత్స్యకార కుటుంబాలకు రూ. 5.88 కోట్ల సాయం చేశామని తెలిపారు. 329 దివ్యాంగ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని, డీఎస్సీ ద్వారా 24 మంది దివ్యాంగ ఉపాధ్యాయులను నియమించామని చెప్పారు. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం తిరుపతిలో కౌన్సిల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై రాజకీయాలు చేయొద్దని మంత్రి డోలా సూచించారు. ప్రమాద ఘటనపై ఎన్డీయే ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. 33 ఏళ్ల స్టీల్ ప్లాంట్ చరిత్రలో ఇలాంటి ప్రమాదం జరగలేదని కార్మికులు చెబుతున్నారని పేర్కొన్నారు. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత భద్రతా వ్యవస్థల్లో అవసరమైన మార్పులు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు.

# అమరావతికి జీఐఐఎస్ రాక




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విద్యాసంస్థ రానుంది. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలకు పేరుగాంచిన గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ (జీఐఐఎస్) అమరావతిలో తన విద్యా సంస్థను ఏర్పాటు చేయనుంది.

ఈ మేరకు జీఐఐఎస్ కే12 ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఏపీ సీఆర్డీఏ మధ్య బుధవారం అధికారిక ఒప్పందం కుదిరింది. సీఆర్డీఏ తరపున జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్) జుబిన్ రాయ్, జీఐఐఎస్ తరపున కంట్రీ డైరెక్టర్ రాజీవ్ కౌల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఈ ప్రాజెక్టు కోసం రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు మండలం శాఖమూరు గ్రామంలో 4 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక పాఠశాల క్యాంపస్‌ను నిర్మించనున్నట్లు జీఐఐఎస్ ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించే లక్ష్యంతో ఆధునిక తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా మైదానాలు, సమగ్ర అభ్యాస వాతావరణంతో క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

అమరావతిలో జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో జీఐఐఎస్ ఏర్పాటు రాజధాని అభివృద్ధిలో మరో కీలక అడుగుగా అధికారులు భావిస్తున్నారు. ఈ సంస్థ రాకతో విద్యారంగ అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు, సామాజిక మౌలిక వసతులు, రియల్ ఎస్టేట్ రంగాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# అమరావతి అభివృద్ధికి మరో కీలక ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

2018లో అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందన్నారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రతిపాదనలు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ ప్రాజెక్టులను మళ్లీ ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు తీసుకెళ్లామని చెప్పారు.

పాత అంచనాలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేకపోవడంతో డీపీఆర్‌లను పునఃసమీక్షించి కొత్తగా రూపొందించినట్లు తెలిపారు. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగుల నివాసాలను ఒకే ప్రాంతంలో ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి రూ. 1,299.08 కోట్లు మంజూరయ్యాయని, ఈ కార్యాలయ సముదాయం సుమారు 23.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని



చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి రూ. 1,234.91 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ సముదాయాలు 31.30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 11 టవర్లతో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్స్, గ్రీన్ ఎనర్జీ సదుపాయాలు, శక్తి పొదుపు ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టనున్నట్లు వివరించారు.

ఈ ప్రాజెక్టుల ఆమోదం కోసం గత రెండేళ్లుగా నిరంతరంగా ఫాలోఅప్ నిర్వహించామని పెమ్మసాని తెలిపారు. కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో ఆర్థిక అనుమతులు పొందగలిగామని చెప్పారు. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర కేబినెట్ స్థాయిలో అన్ని ప్రక్రియలు పూర్తి చేసి అనుమతులు సాధించినట్లు వెల్లడించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టును పర్యవేక్షించారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారం అందించారని తెలిపారు. సీఆర్డీఏ అధికారులు, వివిధ శాఖల సమన్వయంతోనే ఈ కీలక ప్రాజెక్టులు సాకారమయ్యాయని చెప్పారు.

త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభించి నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని పెమ్మసాని తెలిపారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రాజెక్టులు కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు.

అమరావతి కోసం ప్రధానంగా తీసుకున్న మూడు అంశాల్లో అమరావతి బిల్లు, కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, అవుటర్ రింగ్ రోడ్ ఉన్నాయని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో కూడా పురోగతి సాధిస్తున్నట్లు వెల్లడించారు.

విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం వద్ద ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకునేందుకు కృషి చేస్తున్నామని పెమ్మసాని చెప్పారు. అమరావతిపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న విశ్వాసానికి, రాష్ట్ర అభివృద్ధిపై ఉన్న నిబద్ధతకు ఈ ఆమోదం నిదర్శనమని పేర్కొన్నారు.

# ఉత్తరాది, దక్షిణాది అనే భావన దేశానికి ప్రమాదకరం

(మొదటి పేజీ తరువాయి)

సంస్థానాలను ఎంతో కష్టపడి విలీనం చేసి ఏకీకృత భారతదేశాన్ని నిర్మించారని గుర్తు చేశారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే విభజన వాదం ఎవరికీ ఉపయోగపడదని తెలిపారు.

ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడటం సరికాదని పవన్ కల్యాణ్ హితవు పలికారు. రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించి సమస్యలపై చర్చించవచ్చని, కానీ ప్రాంతీయ విభేదాలు సృష్టించడం మంచిది కాదన్నారు.

తాను హైదరాబాద్‌కు రావద్దని కొందరు నాయకులు వ్యాఖ్యానించారని పవన్ కల్యాణ్ తెలిపారు. అలాంటి వాదనలు చేస్తే రాహుల్ గాంధీకి కూడా దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి వస్తుందని అన్నారు. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ప్రతి ఒక్కరికీ వెళ్లే హక్కు ఉందని చెప్పారు.

యువకుడిగా ఉన్న సమయంలో నక్సలైట్ మార్గం వైపు ఆలోచించినప్పటికీ, తన అన్నయ్య తనను నిర్మాణాత్మక మార్గంలో నడిపించారని తెలిపారు. ప్రస్తుతం యువత ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణులు కాకుండా అభివృద్ధి కోరుకుంటోందని అన్నారు.

తెలంగాణ అభివృద్ధి కావాలని తాను కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ చెప్పారు. తెలంగాణలో పోటీ చేయాలని తమ పార్టీ నేతలు కోరారని, తాను ఎక్కడికి వెళ్లాలో ఇతరులు నిర్ణయించలేరని పేర్కొన్నారు. ఈ దేశం మొత్తం తనదేనన్న భావనతోనే తాను మాట్లాడుతుంటానని తెలిపారు.

రాష్ట్రాలు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు కోరడం సహజమేనని, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. యువత ఆశలు, ఆకాంక్షలు మారుతున్నాయని, వాటికి అనుగుణంగా రాజకీయాలు కూడా మారాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కును రెండు సార్లు కాపాడింది మేమే

(మొదటి పేజీ తరువాయి)

స్టీల్ ప్లాంట్ కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్రంతో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రమాదంలో గాయపడిన కార్మికులను పరామర్శించడం తప్పు కాదని, అయితే గతంలో స్టీల్ ప్లాంట్ విషయంలో తీసుకున్న వైఖరిపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ వచ్చి కార్మికులను కలిసే ముందు వారికి క్షమాపణ చెప్పాలని సూచించారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, కార్మికుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యమని నారా లోకేష్ స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ పథకం కింద ఏపీకి రూ.7,707 కోట్ల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు బలోపేతం కావడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని మాధవ్ అన్నారు. ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా రైతులు, మహిళలు, యువత, గ్రామీణ శ్రామికులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంపై నమ్మకంతో నిరంతరం సహకరిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, వర్గాలకు సమానంగా అభివృద్ధి వనరులు అందేలా కేంద్ర ప్రభుత్వం పారదర్శక విధానాలను అనుసరిస్తోందని మాధవ్ పేర్కొన్నారు.

## భూగర్భ కేబులింగ్‌తో నిరంతర విద్యుత్



(మొదటి పేజీ తరువాయి)

అమరావతిలో బుధవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్ల పురోగతిపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయే సందర్భాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అత్యవసర సేవలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు భూగర్భ కేబులింగ్ వ్యవస్థను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రముఖ దేవాలయాల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు తక్షణమే సరఫరా పునరుద్ధరించే విధానాలపై అధికారులతో మంత్రి చర్చించారు. విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో ట్రాన్స్‌కో జేఎండీ, సీపీడీసీఎల్ సీఎండీ, డైరెక్టర్లు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింహాచలంలో మాధవ్ ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్)**: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా 4,400 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ.. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించి విజయవంతంగా 4,400 రోజుల పాలన పూర్తి చేయడం విశేషమని ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

మోదీ 12 ఏళ్ల నిరంతర పాలన దేశంలో సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపిందని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడంలో మోదీ నాయకత్వం కీలకంగా నిలిచిందని తెలిపారు.

డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ ద్వారా దేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రభుత్వం ప్రధాన ఆర్థిక వ్యూహంగా మార్చిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్, జిల్లా అధ్యక్షుడు పరశు రాం రాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్‌గా బాధ్యతల్ని చేపట్టిన డాక్టర్ నందకిషోర్



విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్): ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్(ఏపీఎంసి) ఛైర్మన్ గా డాక్టర్ నందకిషోర్ బుధవారంనాడు పదవీ బాధ్యతల్ని చేపట్టారు. విజయవాడలోని మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. పదవీ బాధ్యతలు స్వీకరణ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్( ఎన్ఎంసి ) మార్గదర్శకాల్ని అనుసరిస్తూ నకిలీ డాక్టర్లపై తగిన చర్యల్ని తీసుకుంటామని ఆయన అన్నారు. డాక్టర్లకి, ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తానన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ సుధాకర్, ఏపీఎంసి సిబ్బంది పూల గుచ్ఛాలు, శాలువలతో ఛైర్మన్‌ను సత్కరించారు.

## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా



- **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకుల కుటుంబాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సందర్భంగా 23వ డివిజన్ దరియా నగర్‌లో ఇటీవల స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జి మల్లెల రత్నకుమారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అభివృద్ధికి ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె లేని లోటు పార్టీకి తీరనిదని పేర్కొన్నారు.

అదే విధంగా 24వ డివిజన్ శివరాం నగర్‌లో పార్టీ నాయకురాలు నిమ్మగడ్డ ప్రమీల మాతృమూర్తి ఇటీవల కన్నుమూయడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అనంతరం 34వ డివిజన్ ఫాతిమాపురంలో షేక్ చిన్న బాజీ గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబం తమ కుటుంబమేనని, కష్టసుఖాల్లో వారికి అండగా నిలవడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. బాధిత కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.

## యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి




- **ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**

**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు, ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం నందు హెచ్ ఫౌండేషన్ మరియు పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ వారి సహకారంతో యడ్ల రాజ్యలక్ష్మి మెమోరియల్ వారి సౌజన్యంతో రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, జట్టు భావన అలవడతాయని,టోర్నమెంట్‌లో పాల్గొన్న అన్ని జట్ల క్రీడా స్ఫూర్తిని అభినందిస్తూ, విజేతలకు ట్రోఫీలు, మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,రాష్ట్రంలోని వివిధ జిల్లాల క్రీడాకారులు , స్థానిక ప్రజలు, మహిళలు, చిన్నారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



- **కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు మొవ్వా వేణుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి కేక్ కట్ చేసి నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవ, రాజకీయ రంగం మరియు సినీ రంగంలో బాలకృష్ణ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం మిర్చి యార్డు డైరెక్టర్ మేళం సైదయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి, డేగల ప్రభాకర్ స్వయంగా కేక్ తినిపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నందమూరి బాలకృష్ణ మరియు మేళం సైదయ్యలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పరిశీలనలో ప్రింటింగ్ రంగానికి పారిశ్రామిక హోదా

- **త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి**
- **ఆంధ్రప్రదేశ్‌లో 50 వేల మందికి ఉపాధి**
- **మీడియాతో రాష్ట్ర మంత్రి భరత్**



**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్రంలో ప్రింటింగ్ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని, దీనిపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి భరత్ స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట్యాల బసవయ్య అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.

అనంతరం మంత్రి భరత్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. ఇప్పటికే ప్రింటింగ్ రంగానికి విద్యుత్ ఛార్జీలకు సంబంధించి పారిశ్రామిక హోదాను వర్తింపజేశామని, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి టారిఫ్ సవరణ కూడా అమలులోకి వచ్చిందని తెలిపారు.

ప్రపంచంలోని పలు అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రింటింగ్ రంగాన్ని 4వ లేదా 5వ అతిపెద్ద పరిశ్రమగా గుర్తిస్తూ పారిశ్రామిక హోదా కల్పించారని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి కూడా ఈ రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వాలనే డిమాండ్ వస్తోందని, దీనిపై తాము కూడా కసరత్తు చేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 40 నుంచి 50 వేల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, కాబట్టి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో, సరికొత్త కాన్సెప్ట్‌లతో ముందుకు రావాలని, పరిశోధన మరియు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. ఆధునిక సాంకేతికతను జోడించుకున్నప్పుడే ఈ రంగంలో మరింత విజయవంతం కాగలరని ఆకాంక్షించారు. వ్యవస్థలో ఏవైనా మార్పులు రావాలంటే రాత్రికి రాత్రే సాధ్యం కాదని, విన్-విన్ పద్ధతిలో నిరంతర ఫాలో-అప్ అవసరమని మంత్రి వ్యాఖ్యానించారు. అసోసియేషన్ ప్రతినిధులు క్రమం తప్పకుండా తమతో సంప్రదింపులు జరపాలని, పరిశ్రమల శాఖ తరఫున ప్రింటింగ్ రంగానికి ఉన్న అన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ముద్రణా రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పారిశ్రామిక పార్కుల్లో ప్రింటింగ్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ప్లాట్లను రిజర్వ్ చేసి కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట్యాల బసవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముద్రణా రంగానికి గతంలో ఎదురైన విద్యుత్ ఛార్జీల భారాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత 2011వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ముద్రణా రంగాన్ని ఇండస్ట్రియల్ కేటగిరీ నుంచి కమర్షియల్ కేటగిరీలోకి మార్చారని, దీనివల్ల గత 15 సంవత్సరాలుగా తాము అత్యధికంగా కమర్షియల్ విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డామని వివరించారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ సహకారంతో ఎపిఇఆర్‌సి హియరింగ్‌కు హాజరై, న్యాయవాదుల ద్వారా బలమైన వాదనలు వినిపించి, ముద్రణా రంగాన్ని తిరిగి కమర్షియల్ నుంచి ఇండస్ట్రియల్ కేటగిరీలోకి మార్పించుకోగలిగామని తెలిపారు. ఇందుకు ఎంతగానో సహకరించిన మంచి ప్రభుత్వానికి, మంత్రి వర్యులకు ముద్రణా రంగ పారిశ్రామికవేత్తల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

అదేవిధంగా, ప్రింటింగ్ రంగాన్ని ఇప్పటివరకు కేవలం ఒక వ్యాపారంగానే చూస్తున్నారని, దీనికి పూర్తిస్థాయిలో 'పరిశ్రమ'గా గుర్తింపు ఇవ్వాలని మంత్రి టీజీ భరత్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కోలా వెంకటరమణ, సలహాదారులు మిక్కిలినేని వెంకట శివప్రసాద్, కార్యదర్శి కట్రగడ్డ మోహన్, ఆల్ ఇండియా ఫెడరేషన్ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధి రవీందర్ రెడ్డి, తెలంగాణ ప్రింటర్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, సభ్యులు చక్కా శివప్రసాద్ హర్షారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చిన్న చిత్రాలకు 'కూటమి' అండ: మంత్రి కందుల దుర్గేష్ భరోసా

- **రాజమహేంద్రవరం క్యాంప్ కార్యాలయంలో '1/3' (వన్ బై థర్డ్) సినిమా వీడియో సాంగ్ లాంచ్.. చిత్ర యూనిట్‌కు మంత్రి దుర్గేష్ గ్రాండ్ బూస్ట్!**



**రాజమహేంద్రవరం(జర్నలిస్ట్ ఫైల్)** :తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కొత్త ఆలోచనలతో, వైవిధ్యభరితమైన కథలతో వచ్చే చిన్న చిత్రాలకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. స్థానిక ప్రతిభను వెలికితీస్తూ, ఒక బలమైన సామాజిక సందేశంతో తెరకెక్కిన '1/3' (వన్ బై థర్డ్) చలనచిత్ర ప్రత్యేక వీడియో సాంగ్‌ను బుధవారం ఉదయం రాజమహేంద్రవరంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అధికారికంగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సినీ పరిశ్రమకు కొత్త రక్తం, కొత్త ఐడియాలు ఎంతో అవసరమని అభివర్ణించారు."ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమ మరింత విస్తరించాలి. ముఖ్యంగా, '1/3' లాంటి వినూత్న ప్రయత్నాలతో వచ్చే చిన్న చిత్రాల మనుగడకు మా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంది. సరికొత్త కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా ఘన విజయం సాధించాలి. ఇందులో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు టాలీవుడ్‌లో ఉజ్వల భవిష్యత్తు లభించాలని ఆకాంక్షిస్తున్నాను."అన్నారు.

ఈ చిత్రం పూర్తి కమర్షియల్ హంగులతో పాటు, ప్రకృతి రమణీయతకు నిలయమైన తూర్పుగోదావరి జిల్లాలోని పలు మనోహరమైన ప్రాంతాలలో షూటింగ్ జరుపుకుందని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ రోజు సాయంత్రం 4 గంటలకే ప్రముఖ 'శబరి మ్యూజిక్' యూట్యూబ్ ఛానల్ ద్వారా ఈ సాంగ్ ప్రేక్షకుల ముందుకు వచ్చి సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని థియేటర్లతో పాటు, ఒక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో కూడా ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

ఈ ప్రత్యేక కార్యక్రమంలో '1/3' చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించిన యువ నటులు మహేశ్ తేజ, వెంకటేష్ ముత్యాల, దీపక్, నాని తదితరులు పాల్గొని, తమ చిత్రానికి సపోర్ట్ అందించిన మంత్రి కందుల దుర్గేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిత్ర యూనిట్ సభ్యులందరినీ మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి, సినిమా సక్సెస్ కావాలని ఆశీర్వదించారు.

## ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- **పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి: జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం, పోలీస్ సేవల మెరుగుదల లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మే నెల నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో నమోదైన నేరాలు, దర్యాప్తు పురోగతి, కేసుల పరిష్కారం, నిందితుల అరెస్టులు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులపై సమీక్షించారు.

పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, బాధితులకు న్యాయం చేయడంలో అలసత్వం ప్రదర్శించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పోలీస్ సేవలు అందించి శాఖపై నమ్మకాన్ని మరింత పెంచాలని సూచించారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలు, వార్డుల వారీగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, మోసాల కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో ఛార్జిషీట్లు దాఖలు చేయాలని తెలిపారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సరఫరా మూలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, బైండోవర్ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. డయల్-100, డయల్-112 ద్వారా వచ్చే సమాచారంపై తక్షణ స్పందన అందించాలని, మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

రాత్రి గస్తీలు పెంచి అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచాలని, డ్రోన్ గస్తీల ద్వారా నిర్మానుష్య ప్రాంతాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించి నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి, ఎ.టి.వి. రవికుమార్, ఎ. హనుమంతు, ఎస్బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ సంకురయ్య, ఇతర డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 22న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవ ముగింపు సభ

- **తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు : బాలకృష్ణ**



**హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్)** : బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని జూన్ 22న హైటెక్ సిటీలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించనున్నట్లు ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

ఆస్పత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో ప్రారంభమైన బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రజలకు సేవలు అందిస్తోందన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు, బసవతారకం ఆశయాల మేరకు సంస్థను కొనసాగిస్తున్నామని తెలిపారు. రజతోత్సవాల సందర్భంగా ఏడాది కాలంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జూన్ 22న జరిగే ముగింపు కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నట్లు తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా పాల్గొంటారని చెప్పారు.

మీడియా సమావేశానికి ముందు ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో బాలకృష్ణ పాల్గొన్నారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారితో పంచుకున్నారు. చిన్నారులకు బొమ్మలు, బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆస్పత్రికి అందించిన పలు విరాళాలను స్వీకరించారు. హైదరాబాద్‌కు చెందిన సీతారామరాజు అందించిన రూ.లక్ష విరాళంతో పాటు త్రివేణి, కృష్ణవేణి పాఠశాలల విద్యార్థులు క్యాన్సర్ రోగుల సహాయార్థం సేకరించిన రూ.1,01,116 విరాళాన్ని అందించారు. అమరావతి తుళ్లూరు క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి కాకర్ల రాఘవేంద్రరావు అందించిన రూ.10 లక్షల విరాళాన్ని కూడా స్వీకరించారు.

చిన్నారులు చేస్తున్న సేవా కార్యక్రమాలను బాలకృష్ణ అభినందించారు. తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికోటేశ్వరరావు, అసోసియేట్ డైరెక్టర్ - అకడమిక్స్ డాక్టర్ కల్పనా రఘునాథ్, వైద్య విభాగాధిపతులు, వైద్యులు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో జగన్ పర్యటనపై విమర్శలు

- **స్టీల్ ప్లాంట్ బాధితుల పరామర్శ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం, ఆసుపత్రిలో హడావుడిపై అభ్యంతరాలు**

**విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్)** : వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖ పర్యటన విమర్శలకు దారితీసింది. స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో గాయపడిన కార్మికులను పరామర్శించేందుకు బుధవారం విశాఖ వచ్చిన ఆయన పర్యటన సందర్భంగా భారీగా పార్టీ కార్యకర్తలు తరలిరావడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

అల్లిపురం, డాబాగార్డెన్స్, జైల్ రోడ్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్టీల్ ప్లాంట్ బాధితులను జగన్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను కలిసి సానుభూతి తెలిపారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు తమ ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రయత్నించామని, కేంద్రానికి లేఖలు రాశామని, అసెంబ్లీలో తీర్మానం చేశామని జగన్ పేర్కొన్నారు. అయితే పరామర్శ కార్యక్రమం సందర్భంగా వైఎస్సార్సీపీ శ్రేణుల వ్యవహారంపై విమర్శలు వ్యక్తమయ్యాయి.

ఆసుపత్రి ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు గుమిగూడి నినాదాలు చేయడంతో రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడ్డారని ఆరోపణలు వచ్చాయి. పోలీసులు మైకుల ద్వారా నినాదాలు చేయవద్దని సూచించినా కార్యకర్తలు పట్టించుకోలేదని పేర్కొన్నారు.

జగన్ మీడియాతో మాట్లాడుతున్న సమయంలో కూడా పార్టీ కార్యకర్తలు నినాదాలు చేయడంతో ఆసుపత్రి వాతావరణానికి ఇబ్బంది కలిగిందని విమర్శలు వెల్లువెత్తాయి. కొంతమంది నాయకులు వారించినా కార్యకర్తలు వినలేదని తెలిపారు.

ఇదిలా ఉండగా స్టీల్ ప్లాంట్ అంశంపై జగన్ చేసిన వ్యాఖ్యలపైనా రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. మీడియా సమావేశంలో గతంలో తీసుకున్న నిర్ణయాలను వివరించే సమయంలో ఆయన వెనుక ఉన్న నాయకుల నుంచి సమాచారం తీసుకుంటూ మాట్లాడాల్సి వచ్చిందని విమర్శకులు పేర్కొన్నారు.

స్టీల్ ప్లాంట్ సమస్యపై పూర్తి అవగాహన లేకుండా కేవలం రాజకీయ ఉనికి కోసం పర్యటన చేశారనే ఆరోపణలు వినిపించాయి. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వాస్తవ పరిస్థితులపై స్పష్టమైన అవగాహనతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవం



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్):** స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు బుధవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవం లో భాగంగా స్థానిక వైద్యాధికారి సంపత్ కుమార్,బద్వేల్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ కలిసి మలేరియా మరియు డెంగ్యూ పై వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో వర్షాకాలం వస్తుండడంతో ప్రతి ఒక్కరూ దోమల నివారణకై దోమతెరలు వాడాలని వారు సూచించారు. అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ ఉండకుండా వారానికి ఒకసారి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని వారు కోరారు. నీరు నిల్వ ఉంచినట్లయితే నీటిలో లార్వాలు పెరిగి అవి దోమలుగా తయారవుతాయని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మాధవ నాయుడు,వెంకటరెడ్డి,జనార్ధన్,ఎల్.టి రమణ,ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ వీర జోష్ణ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదాల వారి శుభకార్యంలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు



**బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్):** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రముఖ వ్యాపారవేత్త యాదాల వెంకటసుబ్బయ్య కుమార్తె యాదాల వైష్ణవి ఓణీల శుభకార్య వేడుకల్లో బ్రహ్మంగారిమఠం మండలం రాజకీయ ప్రముఖులు పాల్గొని సందడి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి తెలుగుదేశం మండల సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి ఎస్సార్ శ్రీనివాసుల రెడ్డి సోమిరెడ్డి పల్లె సహకార బ్యాంక్ చైర్మన్ ఎల్లటూరు సాంబశివరెడ్డి మలినేని రామయ్య బ్రహ్మంగారిమఠం మండల వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షులు సారే రామానాయుడు గౌరవ సలహాదారుడు తిప్పన మాధవ నాయుడు సెక్రటరీ పత్తి సురేష్ గుప్తా పెంచల్ రెడ్డి టీడీపీ నాయకులు మేకల సుధాకర్ పాల్గొని చిరంజీవి యాదాల వైష్ణవిని ఆశీం-ర్వదించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**చౌటుప్పల్ డివిజన్, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) :** చౌటుప్పల్–నారాయణపూర్ మండలాల భవన నిర్మాణ కార్మికులు మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిపై భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వివిధ ప్రజా, కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పెండింగ్‌లో ఉన్న పలు డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం ప్రధాన డిమాండ్లు: 55 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు రూ. 5,000 పెన్షన్ మంజూరు చేయాలి. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలి. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి. ప్రమాదాల కారణంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలి. సంక్షేమ బోర్డు కార్డు కలిగిన కార్మికుడు సహజ మరణం చెందితే వారి కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. కార్మికుల కుమార్తెల వివాహాలకు రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించాలి. సంక్షేమ బోర్డు కార్డు కలిగిన కార్మికుల కుటుంబాల్లో ప్రసూతి సమయంలో రూ. 60 వేల ఆర్థిక సాయం అందించాలి. సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, ప్రభుత్వమే నేరుగా కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించి, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొల్లా మౌని, రాములు, నరసింహ, సుక్క యాదయ్య, ఎర్నం శ్రీనివాస్, నెలికంటి నరసింహ, కలకుంట్ల శివకుమార్, వెంకటయ్య, సీమకండ్ల శ్రీరాములు, మడారి మార్క్, సదానందం, నరసింహ, శ్రీను, జువ్వి యాదయ్య, లింగస్వామి, రేఖ, మల్లయ్య, ఉబ్బు యాదయ్య, జాజుల భిక్షపతి, గజ్జల రాజు, ఊదరి రామచంద్రం, బందేలా ఈశ్వర్, బాదరాజు లక్ష్మయ్య, గోరిగె సోములు, ఆదిమూలం నందీశ్వర్, కొంగరి మారయ్య, జంగయ్య, పులమోని శంకర్, దుర్గం గాలయ్య, సిరిపంగి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో నూతన బోర్‌వెల్ పనులు ప్రారంభం



**తాండూర్, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి అవసరాల కోసం నూతన బోర్‌వెల్ పనులను మంగళవారం సర్పంచ్ కుప్పపెల్లి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి బోర్‌వెల్ మంజూరుకు డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి కృషి చేశారని, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సహకారంతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిత్య అవసరాల కోసం బోర్‌వెల్ మంజూరు చేయించామని, మాట ఇచ్చి నెరవేర్చామని అన్నారు. నూతన బోర్‌వెల్ మంజూరు కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, నీలయపల్లి సర్పంచ్ పులవేణి తిరుపతి, ఉప సర్పంచ్ రాపల్లె సత్తి, వార్డు సభ్యులు కత్తర్ల రవి, కాంగ్రెస్ నాయకులు వీసా శంకర్, భూత్కూరి కమలాకర్, తోటపల్లి ఎల్లయ్య, రాజా, రామ్ చందర్, ఓరుగంటి సుధాకర్, గోన శ్రీనివాస్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## గోపాల్ నగర్‌లో సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**తాండూర్, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) :** డ్రైనేజీ నిర్మాణంతో గ్రామంలో పారిశుధ్య సమస్య తీరుతుందని సర్పంచ్ గాట్ల నర్సయ్య అన్నారు. తాండూర్ మండలం గోపాల్ నగర్ గ్రామ పంచాయతీలో సైడ్ డ్రైనేజీ పనులను మంగళవారం ఎంపిడిఓ శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గట్టు మురళీధర్ రావుతో కలిసి అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సునీత రామ్మోహన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్, పంచాయతీ కార్యదర్శి సౌందర్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లిప్రజల సౌకర్యార్థం వేసిన సీసీ రోడ్డును ఆక్రమణల గురి

-మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి



**చౌటుప్పల్ డివిజన్, జూన్ 10 (జర్నలిస్ట్‌ఫైల్):** ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా చౌటుప్పల్ బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన ఇటీవల సీసీ రోడ్డును నిర్మించారు. అయితే అదే రోడ్డుపై చెరుకు రసం బండిని ఏర్పాటు చేయడం వల్ల రహదారి ఇరుకుగా మారి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన రోడ్డుపై ఆక్రమణలు కొనసాగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని వారు పేర్కొంటున్నారు. అందువల్ల చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి, సీసీ రోడ్డుపై ఉన్న చెరుకు బండిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ పత్రిక ముఖంగా స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## జగిత్యాల బాక్సర్లకు రాష్ట్రస్థాయి అవకాశం



**జగిత్యాల, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో అండర్-15 బాలురు, బాలికలకు బాక్సింగ్ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వేయింగ్, ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. జగిత్యాలకు చెందిన చింత గుణ తేజ్ (32-35 కేజీల విభాగం), శశాంక్ (61-64 కేజీల విభాగం), కట్ట వాసవి (బాలికల 40-43 కేజీల విభాగం) రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు కోచ్ నల్ల నవీన్ తెలిపారు. ఈ నెల 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఖేల్ ఇండియా కోచ్ నల్ల నవీన్, కే. రవికుమార్, జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పాదం మహేందర్, కార్యదర్శి గువ్వ శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సంపత్‌కుమార్ అభినందించారు

## వనమహోత్సవం లో తల్లి పేరు మీద ఒక మొక్క నాటిన సర్పంచ్



**పెగడపల్లి, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా తల్లి పేరు ఒక మొక్క నాటిన గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటి వాతావరణం లో ఏర్పడే కాలుష్యాన్ని నివారి ం చగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, సి ఆర్ పి సంతోషి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే ఉలికెందుకు



-హరీష్ రావు పై వ్యాఖ్యలనుఖండించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

-6 గ్యారంటీల హామీ ఏమైంది ఇచ్చింది కాదు.. ఎగ్గొట్టింది చెప్పాలి

**పెద్దపల్లి, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే ఉలిక్కిపడాల్సిన అవసరం లేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిస్పష్టం చేశారు. మీడియా సమావేశంలో దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత టి. హరీష్ రావు పెద్దపల్లి పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ప్రశ్నించగా, స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆచరణలో అమలు కాని అనేక హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా హామీలను తప్పించుకుంటోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం జరుగుతోందని, రూ. 80,500 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం పెద్ద జోక్ అని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సాగునీరు అందుతూ పంట దిగుబడులు పెరిగాయని తెలిపారు. 2014-15లో 68.17 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి ఉండగా, 2023-24 నాటికి సుమారు 260 లక్షల టన్నులకు పెరిగిందని ఆయన వివరించారు. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెట్టే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, సోలార్ పంపుసెట్ల పేరుతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ప్రీపెయిడ్ మోటార్ల అంశం ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సోలార్ పంపుసెట్లు అంటూ రైతులను గందరగోళానికి గురి చేస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ. 2,500, కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, ఆసరా పెన్షన్ రూ. 4,000, రైతు బీమా, రైతు భరోసా వంటి హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండాతప్పించుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు 1000 రోజులకు దగ్గరపడుతున్నా అమలు దిశగా చర్యలు లేవని విమర్శించారు. గత ఐదున్నర నెలలుగా రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో మరణించిన రైతుల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా అందడం లేదని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తే ఇందిరమ్మ బీమా పథకం గురించి చెప్పడం విడ్డూరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాల ద్వారా గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందని ఆయన తెలిపారు. ఈ సీజన్‌లో పెద్దపల్లి నియోజకవర్గంలో అధిక తూకం లేకుండా ధాన్యం కొనుగోలు జరిగిందా అని ప్రశ్నించారు. మిల్లర్లు ట్రక్ షీట్లు మార్చి రైతులకు అన్యాయం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రతిపక్షంగా ప్రజల సమస్యలను ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు స్పందించకుండా తొందరపాటుతో వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం తగదని హెచ్చరించారు. హరీష్ రావు ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. అలాంటి నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం తగదని, వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని దాసరి మనోహర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, గర్రెపల్లి పిఎసిఎస్ చైర్మన్ సందీప్ రావు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పీటిసి వంగాల తిరుపతిరెడ్డి, ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ సుజాత రవీందర్, నాయకులు మార్కు లక్ష్మణ్, సలేంద్ర రాములు, ముత్యాల రాజయ్య, తీగల సదయ్య, కొయ్యడ సతీష్ గౌడ్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి, కార్తీక్, ఖదీర్ ఖాన్, కొండల్ రాజా, దేవానంద్ శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్, అల్లం సదయ్య, శ్రీనివాస్ రెడ్డి, ముఖీమ్, వహీద్, బాలసాని నరేష్, అజార్, ఆదిల్, అతిక్, శ్రావణ్, రాజేష్, జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బాలల కథల పోటీలకు ఎంట్రీలు పంపండి

**- ప్రపంచ బాలల తెలుగు మహాసభల నిర్వాహకులు డాక్టర్. గజల్ శ్రీనివాస్**



ఖమ్మం,జూన్ 10(జర్నలిస్ట్ఫైల్):ఈ ఏడాది డిసెంబర్ 5, 6 తేదీలలోఒంగోలు నగరంలోని నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో జరగనున్న నాలుగవ ప్రపంచ బాలల తెలుగు మహాసభలు సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో బాలబాలికల కోసం తెలుగు కథల రచనా పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రపంచ బాలల తెలుగు మహాసభల నిర్వహకులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు, ముమ్మారు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్. గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాషా సాహిత్యాల పట్ల చిన్నారుల్లో ఆసక్తి పెంపొందించడం, సృజనాత్మక రచనా నైపుణ్యాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.పోటీలు రెండు విభాగాలలో నిర్వహించబడతాయని తెలిపారు. మొదటి విభాగంలో 6 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లలు,రెండవ విభాగంలో 11 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలు కథలు పంపాలని తెలిపారు. వచ్చేనెల 31వ తేదీ లోగా బాలలు తమ కథలను పంపాలని కోరారు. ఈ కథల పోటీల ఫలితాలను ఆగస్టు పదవ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు.కథ రెండు ఎ4 సైజు పేజీలకు మించకూడదు.కథ పూర్తిగా రచయిత స్వంత సృజన అయి ఉండాలి.ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచన మాత్రమే పంపాలి. అనువాదాలు అనుమతించబడవు.తెల్లకాగితంపై స్పష్టంగా ఒకవైపు మాత్రమే రాయాలి , తెలుగులో టైప్ చేసి పంపవచ్చును.కథ చివర రచయిత పేరు, వయస్సు, తల్లిదండ్రుల పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా పేర్కొనాలి.న్యాయనిర్ణేతల నిర్ణయమే తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది.ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ 3,116/-ద్వితీయ బహుమతిగా -- రూ 2,116/-తృతీయ బహుమతి -- రూ 1,116/-మూడు ప్రోత్సాహక బహుమతులు -- రూ 516/- చొప్పున విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రం, పతకం ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై అందజేయబడతాయని గజల్ శ్రీనివాస్ తెలిపారు. కథలు పంపవలసిన చిరునామా- ధూళిపాళ్ళ మాధవి,సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9949735253.తెలుగు భాషను ప్రేమించే చిన్నారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా బాలల ప్రపంచ తెలుగు మహా సభల కార్యక్రమాల అంతర్జాతీయ, జాతీయసమన్వయకర్తలు రాధికా మంగిపూడి, కొల్లి రమావతి కోరారు.అర్హత కలిగిన కథలు వివిధ తెలుగు పత్రికలయందు, ప్రత్యేక సంచికల యందు ప్రచురితము కాగలవని మహా సభలముఖ్య సమన్వయ కర్తలు డా.కొత్త మురళీధర్ రెడ్డి, కోగంటి శ్రీకాంత్ లు తెలిపారు.

## ఉద్యమాలే సిపిఐ కి బలం : సిపిఐ నేత భాగం హేమంతరావు




ఖమ్మం, కొణిజర్ల, (జర్నలిస్ట్ ఫైల్) : ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించడం ద్వారానే సిపిఐ బలోపేతం కానున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. మంగళవారం కొణిజర్ల దొండపాటి భవన్లో ఎస్ కే సలీం అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రామ శాఖ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీల పోరాట త్యాగాల వల్ల పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు , సాగు భూములు, రేషన్ కార్డులు ,పెన్షన్లు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువైనవి అని వారు అన్నారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు అధికారం కోసం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికార పీఠం లక్ష్యంగా పని చేస్తున్నాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చైతన్యంతోని తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా తిరుగుబాటుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలు చట్టసభల్లో బలంగా ఉన్నప్పుడే పేద ప్రజలకు మేలు జరిగే అవకాశాలు ఉంటాయని లేకుంటే బిజెపి ఇతర బూర్జువ పార్టీలు అధికారులకు వస్తే వారి ప్రయోజనాల కోసమే పనిచేస్తాయని వారు పేర్కొన్నారు . ఈ శిక్షణ తరగతులు ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర సభ్యులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జముల జితేందర్ రెడ్డి, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏనుగు వెంకటేశ్వరరావు దేశంలో కమ్యూనిస్టు పాత్ర అనే అంశాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, దొండపాటి రమేష్, జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి తోటపల్లి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి మాజీ సర్పంచ్ ఉడుగు పాపయ్యకు ఘన నివాళి



తిరుమలాయపాలెం జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) : మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉడుగు పాపయ్య అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆయన భౌతిక కాయంపై పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉడుగు పాపయ్య సిపిఐ పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన మృతి చెందడం సిపిఐ పార్టీ కి తీరనిలోటని అన్నారు. పాపయ్య ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ,సిపిఐ సీనియర్ నాయకులు చావా వెంకట్రావు, మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్, గుగ్గిల అంబేద్కర్, సిరి గద్దె ఉపేందర్, తదితరులు నివాళులర్పించారు.

## జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపిక



నిజామాబాద్ రూరల్ సిరికొండ జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) : కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఈ నెల 11 నుండి 14 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఇండియా --2026 పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం జట్టును అభినందించారు.గత ఏప్రిల్ నెల 23 నుండి 26 వరకు ఆర్మూర్ క్రీడా మైదానంలో నిర్వహించిన నిజామాబాద్ రీజినల్ ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఇండియా అండర్--11 ఛాంపియన్‌షిప్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రూప్ బి విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు.పాఠశాలకు చెందిన హర్షిత్, సతీష్, శివచరణ్, శ్రీరామ్, సాయి సృజన్, అభిరామ్, విశ్వక్ సేనా, విధ్వాన్, రిషివరుణ్ తేజ్, రిశ్విత్, పి. రిత్విక్, టి. రిత్విక్ లు సభ్యులుగా, పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు బాదావత్ సంతోష్, దండు అనిల్ లు కోచ్, మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు బెంగుళూరుకు వెళ్తున్న సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వేదిక వరకు చేరుకోవడం గొప్ప విజయమని, విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తితో అత్యుత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు అనిల్, సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారం వస్తే సమాజాన్ని అణిచివేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్...

**- పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నరు- మంథనిలో దుద్దిళ్ల రాజ్యాంగం..పోలీసుల రాజ్యం నడుస్తుంది- మా వర్గాలకు తగువులాట పెట్టి హైదరాబాద్‌లో మంట కాగుతున్న దుద్దిళ్ల**

**- దుద్దిళ్ల అడుగులకు మడుగుల ఒత్తే పోలీసులను వదిలిపెట్టం- జైల్ భరోకు పిలుపునిస్తే మీ జైల్లు కూడా సరిపోవని గమనించాలే- కాంగ్రెస్ నాయకుడిని కాపాడేందుకే పూదరి సత్యంను అరెస్ట్ చేసిండ్లు**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) : మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఈ సమాజాన్ని అణిచివేస్తూ తొక్కిపెడుతూ ఎవరు మాట్లాడితే వాళ్లను జైలుపాలు చేస్తూ రాజ్యమేలుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు,కమాన్‌పూర్ మార్కెట్ కమటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్ట్ చేయడంతో రామగుండం సీపీ కార్యాలయం చేరుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రతి రోజు ఏదో ఒక విధ్వంసంతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో బండి రాజు అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో అక్రమంగా పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్ట్ చేశారని, పూదరి అరెస్ట్ చెల్లదని ఇప్పటికే ఒకసారి జడ్జి చెప్పారని, ఈసారి కూడా జడ్జి పూదరి అరెస్ట్ చెల్లదని వెనక్కి పంపించారని, రామగుండం పోలీసులకు ఖాకీ దుస్తులు వేసుకునే నైతిక హక్కు లేదని, ఇప్పుడు పోలీసులు తలలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఈనాడు మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్ రాజ్యాంగం, పోలీసుల రాజ్యం నడస్తుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తలేదన్నారు. రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనికి వచ్చి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్టుకునే కర్ణాటక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిండని, మంథనిలో రాజ్యాంగాన్ని వంచించి అవమానపర్చి చేతులో పట్టుకున్నందుకు సిగ్గు పడాలన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన జోకర్ తమ్ముడు కలిసి తనపై రౌడీషీట్ పెట్టించాడని, అయినా తాము వాళ్లను, వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన పోలీసులను వదిలిపెట్టామని అన్నారు. కానీ పూదరి సత్యనారాయణను రాత్రి రెండు గంటలకు పట్టుకు వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్, ఆయన తమ్ముడు హైదరాబాద్‌లో ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని, వాళ్లకు వత్తాసు పలుకుతున్న పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. దుద్దిళ్ల రాజ్యాంగం ఎక్కువ రోజులు నడువదని, ఇంకా రెండున్నర ఏండ్లు మాత్రమేనని ఆ తర్వాత ఇదే రోడ్డు మీద మీ బార్య తల్లి కూడా ఇక్కడ ఏడ్చే రోజులను తీసుకువస్తమని హెచ్చరించారు. గౌడ్స్, కాపు వర్గాల్లో మా వాళ్లలో వాళ్లకే తగువులాటలు పెట్టించి హైదరాబాద్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మంట కాగుతున్నాడని, రామగుండం పోలీసులను ఇప్పటికే హెచ్చరించినా మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికే జైలుభరో కార్యక్రమం పెడుతామని చెప్పామని, జైలుభరో పెడితే మమ్మల్ని జైల్లో పెట్టడానికి మీ జైల్లు సరిపోవని ఆయన అన్నారు. ఐపీఎస్ అధికారి అంటే రాజ్యాంగాన్ని రక్షించే విధంగా పని చేయాలని, కానీ ఇక్కడ ఐపీఎస్ అధికారి ఉన్నా రాజ్యాంగం అవమానపడుతుందంటే మీ యూనీఫాంకే అవమానం అని గమనించాలని, పూదరి సత్యనారాయణ అరెస్ట్ చెల్లదని రెండోసారి కోర్టు జడ్జి వెనక్కి పంపించారని ఆయన గుర్తు చేశారు.ఆత్మహత్య చేసుకున్న బండి రాజు తమ్ముడు ఇచ్చిన స్టేట్ మెంట్, బాధిత కుటుంబానికి రూ.25లక్షలు ఇస్తమని రాజు మృతికి కారకుడైన వ్యక్తి బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ఆయన వివరించారు. అయితే రాజు ఆత్మహత్యకు కారకుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడంతో బాధిత కుటుంబానికి ఇచ్చే రూ.25లక్షలు ఇవ్వకుండా మోసం చేయడానికి, సదరు వ్యక్తిని కాపాడటానికి, దుద్దిళ్ల శ్రీధర్ కు వత్తాసు పలుకడానికి రాత్రికి రాత్రే పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేశారని, ఏ వన్‌ను వదిలిపెట్టి పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఇంత దౌర్భాగ్యమా అని ప్రశ్నించారు. ఆనాడు ఇక్కడ పని చేసిన ఎస్ఐలు సీఐలను జైలుకు పంపడానికి దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తే తాను కాపాడినా వాళ్లకు ఆ విశ్వాసం కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఈ విషయంలో మంథని సీఐ రాజు, ఏసీపీ రమేష్‌లను మిమ్మల్ని వదిలిపెట్టమన్నారు. మరో రెండున్నర ఏండ్లలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, పదేండ్లు తాము అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో కలిసి గొప్పగా సేవలు అందించామని ఓపిక పడుతుంటే అరాచకాలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆనాడు ఇక్కడ పని చేసిన పోలీసులు నిష్పక్షపాతంగా పని చేశారని, గంజాయి కుట్రకు ఇక్కడ సీపీగా ఉన్న దుగ్గల్ సహకరించడని దుద్దిళ్ల శ్రీధర్ హైదరాబాద్ పోలీసుల ఆశ్రయించిన విషయం గుర్తించాలన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు పోలీసులను వాడుకుంటరని, రామగుండం సీపీ పరిధిలో పని చేసే వాళ్లతో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే కాటారం, భూపాలపల్లి జిల్లా, రామగుండం సీపీ పరిధిలోని పోలీసులు మమ్మల్ని కేసులతో అణిచివేయలేరని,దుద్దిళ్ల శ్రీధరో తామో తేల్చుకుటామన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తనను తన భార్యను అంతం చేసే దాకా పోరాటం చేస్తూనే ఉంటమన్నారు. ఇప్పటికైనా పోలీసులు జాగ్రత్తగా ఉండాలని, రాజ్యాంగాన్ని అనుసరించి పని చేయాలని, ఖాకీ యూనీఫాం రక్షిస్తూ ప్రజలకు ఒక నమ్మకం కల్గించి గౌరవించేలా పని చేయాలని ఆయన హితవు పలికారు.

### బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే శంకరిగిరి మాన్యాలే...మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులకు శంకరగిరి మాన్యాలు తప్పవని, జీవితంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్, నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు కన్నెర్ర జేస్తారని ఆయన అన్నారు. రామగుండం సీపీ పరిదిలోని సీఐలు, ఎస్సైలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నట్లు అర్థం అవుతోందని అన్నారు. ఆనాడు పూదరి సత్యనారాయణగౌడ్ పై పెట్టిన కేసును జడ్జి రిజెక్ట్ చేశారంటే పోలీసులు అవమానపడాలని ఆయన అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్ సింగ్ చెప్పారని పని చేస్తే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పని చేయాల్సి ఉంటుందని గమనించాన్నారు. రామగుండం సీపీ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయలని బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకురావద్దని, ఇక్కడి పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా సీపీ ఆదేశాలు జారీ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతి స్టాక్ పాయింట్ లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా బుకింగ్ యాప్ ద్వారా ప్రణాళికాబద్ధంగా పంపిణీ**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**ఎరువుల గోడౌన్లు,విక్రయ కేంద్రాలు తనిఖీ**

**నానో యూరియా వినియోగాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించండి**

**రైతులకు అవగాహన కల్పించిన జిల్లా పాలనాధికారి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో,సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు.వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని,రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు.ఎడపల్లి మండలంలోని జానకంపేట్,ఎడపల్లిలో గల ఎరువుల గిడ్డంగులు,విక్రయ కేంద్రాలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు.గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా,ఇతర ఎరువులను పరిశీలించి,స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి,ఎన్ని పంపిణీ చేశారు,ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపి,యాప్ వల్ల సమకూరే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు.మన రాష్ట్రంలో అమలు అవుతున్న బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని అన్నారు.ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని,గత రబీ సీజన్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఎరువులు పక్కదారి పట్టకుండా,పారదర్శకంగా,ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని,దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు.నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు.ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు హితవు పలికారు.అయితే రైతులను నానో యూరియా కొనాలని బలవంతం చేయవద్దని,వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని,ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని,డీలర్ల లైసెన్సులు రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.జిల్లా రైతుల అవసరాలకు సరిపడా ప్రస్తుతం 27 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని,ఎక్కడ కూడా కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు నిల్వలను చేరవేస్తున్నామని తెలిపారు.పలు సొసైటీలు డిఫాల్ట్ లో ఉండగా,వాటి పరిధిలోని రైతులకు సైతం ఇబ్బందులు తలెత్తకూడదని,స్థానికంగానే వారికి ఎరువులు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో డీ.సీ.ఎం.ఎస్ ద్వారా ఎరువుల పంపిణీ జరిపిస్తున్నామని అన్నారు.ఒకింత ముందుగానే పంటలు విత్తుకునే బోధన్,బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని,తదుపరి నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలలో కూడా పక్కాగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నామని,స్టాక్ పాయింట్లకు ఎరువుల నిల్వలు చేరవేశామని కలెక్టర్ వివరించారు.మోతాదుకు మించి ఎరువులు,క్రిమిసంహారక మందులు వినియోగించకుండా,వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్,తహసీల్దార్ దత్తాద్రి,జానకంపేట్ సర్పంచ్ అనురాధ,సొసైటీ చైర్మన్ నరేందర్,స్థానిక అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల స్టాక్ పాయింట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) : ఎరువుల గిడ్డంగులు,విక్రయ కేంద్రాలను వ్యవసాయ,రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు,వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా యూరియా,ఇతర ఎరువుల పంపిణీ జరిగేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు,సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.నిబంధనలకు అనుగుణంగా క్రాప్ బుకింగ్ కలిగి ఉన్న రైతులకే పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా నిర్ణీత పరిమాణంలో బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు.బ్యాక్ వాటర్ ఏరియాలోని భూములను ప్రభుత్వం భూసేకరణ జరిపి నష్టపరిహారం చెల్లించినందున,అలాంటి భూములలో పంటలు సాగు చేసే వారికి క్రాప్ బుకింగ్ చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వం అందించే సబ్సిడీలు,ఇతర ప్రయోజనాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పంట భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు.కాగా ఆయా గ్రామాలలో అంగన్వాడి భవనాలు,గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తిస్తూ,త్వరితగతిన కేటాయించాలని తహసిల్దార్లను ఆదేశించారు.ఎక్కడ కూడా స్థలం అందుబాటులో లేనందున నిధులు వెనక్కి మళ్ళిపోకుండా చొరవ చూపాలని అన్నారు.ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్) అమలుకు సంబంధించి బీ.ఎల్.ఓలు,బీ.ఎల్.ఏలకు ఆయా విడతలలో అందించనున్న శిక్షణ కార్యక్రమాలలో సహాయ ఈ.ఆర్.ఓలు,బీ.ఎల్.ఓ సూపర్వైజర్లు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.ఎస్.ఐ.ఆర్ ప్రీ-మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ జన గణన ప్రక్రియ పక్కాగా జరిగేలా నిశిత పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి,ఆయా మండలాల తహసిల్దార్లు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-2 ఘనంగా ముగింపు

**శ్రీనివాసులగూడా జట్టుకు విజేత ట్రోఫీ**

**-- గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటాం: అనిల్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) : రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మామిడిపల్లిలో నిర్వహించిన మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ ( ఎంపిఎల్) సీజన్-2 అండర్-20 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. మామిడిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొని క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి. ఫైనల్ మ్యాచ్‌లో శ్రీనివాసులగూడా జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి రూ.10,000 నగదు బహుమతిని సొంతం చేసుకుంది. ఆ జట్టుకు వినయ్ కెప్టెన్‌గా వ్యవహరించారు. రన్నరప్‌గా నిలిచిన మసీదు మామిడిపల్లి జట్టు రూ.5,000 నగదు బహుమతిని అందుకుంది. ఆ జట్టుకు సాయిరాం నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువ క్రీడాకారులు మరింతగా ఎదిగి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ యువతకు మంచి అవకాశాలు కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన క్రీడాకారులు, నిర్వాహకులు, గ్రామస్తులు మరియు యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు మజీద్, షఫీ, మహేష్, నరసింహ, దర్శన్, రవి, రాకేష్, రాము తదితరులు పాల్గొన్నారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఇటువంటి పోటీలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఇన్ స్ట్రక్టర్ కు 167, ఆయా లకు 79 దరఖాస్తులు



(జర్నలిస్ట్ ఫైల్) నేలకొండపల్లి:పూర్వ ప్రాథమిక పాఠశాల లో పని చేసేందుకు ఇన్స్ట్రక్టర్స్ కు మరియు ఆయా పోస్టుల భర్తీ కి దరఖాస్తులు స్వీకరణ పూర్తి చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. మండలం లోని ఆరు పాఠశాల కు, దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇన్స్ట్రక్టర్స్ కు 167, ఆయా పోస్టులకు 79। దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించిన తరువాత బుధవారం త్రీమేన్ కమిటి తహశీల్దార్, ఎంపీడీఓ, యంఈవో లు అర్హత కలిగిన వారి జాబితా ను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. రాయగూడెం లో టీచర్స్ కు -19. ఆయా లకు 12, చెరువుమాధారం లో టీచర్ కు 28. ఆయా కు 11. పైనంపల్లి టీచర్లు కు '22. ఆయా కు 10. సింగారెడ్డిపాలెం టీచర్ కు 64. ఆయా కు 27,బైరవునిపల్లి లో టీచర్ కు15, ఆయా కు 5, నాచేపల్లి లో టీచర్ కు 19, ఆయా 14 మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు.

## గోదావరి జలాలతో పాలేరు పునీతమవుతుంది

**రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం. పక్క రాష్ట్రాల వారు తెలంగాణలో పంటలు అమ్ముకుంటున్నారు. డీసీసీబీ బ్రాంచి ని ప్రారంభించిన మంత్రులు శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు.**



(జర్నలిస్ట్ ఫైల్) నేలకొండపల్లి:సాగర్, భక్తరామదాసు, గోదావరి జలాలతో పాలేరు నియోజకవర్గం పునీతమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం డీసీసీబీ బ్రాంచిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు కలిసి ప్రారంభించారు. । సందర్భంగా ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గం కు ఉన్న నీటి వనరులు ఏక్కడా లేవన్నారు. ఏడాదిలోనే పాలేరు కు గోదావరి జలాలు వస్తాయన్నారు. రైతులను బాధపెట్టిన - వారు నేడు సీఎం రేవంత్రెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు. రైతులకు రూ.20 వేల కోట రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. పక్కా రాష్ట్రాలలో మొక్కజొన్న లు కొనటం లేదని మన రాష్ట్రంలో అమ్ముకుంటున్నారని అన్నారు. పని చేసిన ప్రభుత్వం ను ఆశ్వీరదిస్తే ప్రజలు బతుకులు బాగుంటాయన్నారు. రైతులు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సభలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు...ఒకప్పుడు సహకార సంఘాలు అంటే రైతులకు మాత్రమే పరిమితంగా ఉండేదన్నారు. ఇప్పుడు అవి వ్యాపార కేంద్రాలు గా మారాయన్నారు. జాతీయ బ్యాంకు ను



మరిపించే విధంగా సహకార బ్యాంకులుగా పని చేస్తాయన్నారు. కోపరేటివ్ సెక్టార్ కు ప్రతీ ఒక్కరూ సహకరించటం వలనే వాటి పరిస్థితి బాగుందన్నారు. రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకరావటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సీపీ సునీల్త్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, దీరావత్ బాలాజీ, ధీరావత్ అశోక రాణి, రాధా కృష్ణమూర్తి ,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలి

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర**



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం రాపర్తినగర్ లో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు,అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్రంగా ఖండించారు.బాలికను లైంగిక వేధింపులకు గురి చేసి భవనంపై నుంచి తోసేసి చంపడానికి కుట్రపన్నిన రాక్షసుడిపై చట్ట ప్రకారం ఫోక్సో కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను వారు కోరారు. బాధితురానికి మెరుగైన వైద్య సాయమందించి ప్రాణాలు కాపాడాలని,కుటుంబానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఇటువంటి అమానుష, అమానవీయ ఘటనలు భవిష్యత్తులో చోటుచేసుకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా రవిచంద్ర, గాంధీ, సీతారాములు, వీరభద్రంలు సూచించారు.

## చేపల మందు పంపిణీలో బజరంగ్ సేన



హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) : హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బతిని గౌడ్ కుటుంబం నిర్వహించిన వార్షిక చేపల మందు పంపిణీ కార్యక్రమంలో బజరంగ్ సేన తెలంగాణ ప్రతినిధులు పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ రావు, నగర అధ్యక్షుడు మనోజ్ మొగల్గిద్ది పాల్గొని దేశవ్యాప్తంగా వచ్చిన రోగులకు స్వయంగా సాంప్రదాయ చేపల మందును అందించారు. ఆతిథ్యానికి మరియు ఆప్యాయతకు చిహ్నంగా, ఈ కార్యక్రమానికి హాజరైన రోగులందరికీ టొమాటో బాత్ పంపిణీ చేశారు. ఈ గొప్ప సంప్రదాయాన్ని సజీవంగా ఉంచుతున్నందుకు నాయకులు బతిని గౌడ్ కుటుంబాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో ఉన్న రోగులు, భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించారు. మన సమాజాలకు సేవ చేస్తూ, వాటిని బలోపేతం చేసే సాంప్రదాయ పద్ధతులను పరిరక్షించాల్సిన ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మిశ్రా, కొండారెడ్డి, శ్రీనివాస్ హాజరై కార్యక్రమానికి తమ మద్దతును అందించారు. ఈ విశిష్టమైన వార్షిక కార్యక్రమంపై కొనసాగుతున్న నమ్మకానికి, విశ్వాసానికి నిదర్శనంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కల్పించేవరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శనంలో పోరాడుతాం

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర**

**- ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి కొప్పుల, పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్,రాజీవ్ సాగర్ తదితర ప్రముఖులతో కలిసి ఢిల్లీలో జాతీయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ బాలకృష్ణన్ తో సమావేశం**




హైదరాబాద్, జూన్ 10(జర్నలిస్ట్ ఫైల్) : దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కల్పించేవరకు తమ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గనిర్దేశనంలో పోరాడుతామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఇందుకోసం కాలం చెల్లిన 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాల్సిన అవసరం ఉందన్నారు.దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఏస్సీ) హోదా కల్పించాల్సిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఐపీఎస్ అధికారి,పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్ సాగర్ తదితర ప్రముఖులతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఢిల్లీ జనపథ్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లోని జాతీయ విచారణ కమిషన్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ జస్టిస్ కే.జీ.బాలకృష్ణన్ తో సమావేశమయ్యారు.అనంతరం తెలంగాణ భవన్ లో రవిచంద్ర,ఈశ్వర్, ప్రవీణ్ కుమార్,రాజీవ్ సాగర్ తదితర ప్రముఖులు విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,ఎప్పుడో 75 ఏళ్ల కిందట 1950లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులను నేడు సవరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.దళిత క్రైస్తవులను బీసీ-సీ కేటగిరిగా పేర్కొనడం సరైనది కాదని, సమంజసంగా లేదని, అన్యాయంగా ఉందని,దీనికి సవరణ చేయాల్సిందిగా బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం జస్టిస్ బాలకృష్ణన్ ను కలిసి వివరించామన్నారు.దళిత క్రైస్తవులను బీసీ-సీ కేటగిరిగా కాకుండా ఏస్సీలుగా గుర్తించాలంటూ కేసీఆర్ నాయకత్వాన అసెంబ్లీలో చర్చించి, ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం గురించి బాలకృష్ణన్ కు వివరించామని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తమ ప్రతినిధి బృందం చెప్పిన అంశాలను కమిషన్ చైర్మన్ సావధానంగా విన్నారన్నారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ దళితులైన ఇద్దరు నాయకులను ఉప ముఖ్యమంత్రులను చేశారని,"దళితబంధు"కు రూపకల్పన చేసి 10లక్షల చొప్పున ఉచిత సాయమందించారన్నారు. మహిళలకు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ తొట్ట తొలి సమావేశాల్లోనే తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లేదని,16మంది కాంగ్రెస్, బీజేపీ లోకసభ సభ్యులు తెలంగాణ ప్రయోజనాలను గాలికొదిలేశారని ఆయన విమర్శించారు.జర్మనీ నియంత హిట్లర్ తో పోల్చుకున్న రేవంత్ రెడ్డి క్రిస్టియన్ అయిపోయినట్లా?, మసీదు,చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేసే తాను బీసీని కాకుండా పోతాన?అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కల్పించాలనే బీఆర్ఎస్ చేస్తున్న డిమాండ్ న్యాయమైనది,ధర్మమైనదని,ఇది ఒక తెలంగాణకు సంబంధించినది మాత్రమే కాదని,యావత్ దేశానికి చెందిన అంశమని ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వాన అహింసా మార్గంలో 14 ఏళ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని,అదే స్ఫూర్తితో పార్లమెంట్ లోపల,బయట దళిత క్రైస్తవుల పక్షాన నిలబడి ఎస్సీ హోదా కల్పించేవరకు మొక్కవోని దీక్షతో బీఆర్ఎస్ ఉద్యమిస్తుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.




# మైనర్ బాలికపై లైంగిక దాడికేసును నీరుగార్చేందుకు అధికార పార్టీ నేతల యత్నాలు

**ఒత్తిళ్లకు తలొగ్గని టూటౌన్ సీఐ**
**ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం వెనుక అసలు కారణాలు**
**- ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి**
**నిందితుడికి మద్దతుగా అధికార పార్టీ నేతలు, ఎందుకంత ప్రేమ**
**- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని టూటౌన్ సీఐ నిజాయితీ**
**అధైర్యపడకండి, నేనున్నా బాధిత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా**
**- భగ్గుమంటున్న మహిళా సంఘాలు**

ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : సభ్య సమాజం తలదించుకునేలా ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్‌లో దారుణం చోటుచేసుకుంది. ఒక 12 ఏళ్ల మైనర్ బాలికపై ఓ కామాంధుడు లైంగిక దాడికి యత్నించి,ఆ విషయం బయటకు వస్తుందనే భయంతో ఆమెను అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తు పైనుంచి కిందకు తోసేశాడు. దీంతో పేద బాలిక వెన్నెముక, పక్కటెముకలు విరిగి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. అయితే ఈ హృదయ విదారక ఘటనలో నిందితుడిని కాపాడేందుకు రాజకీయ నాయకులు రంగంలోకి దిగడం అనేక అనుమానాలకు,విమర్శలకు తావిస్తోంది.

### - ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం వెనుక అసలు కారణాలు

జూన్ ఆరవ తేదీన ఈ ఘోరం జరిగినా, ఆలస్యంగా బయటకు రావడానికి ప్రధాన కారణం ఏమిటనేది అంతుపట్టని విషయం. నిందితుడు ఆర్థికంగా, రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి కావడం, బాధితురాలి తల్లిదండ్రులు కూలినాలి చేసుకుని బ్రతికే నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక రాజకీయ నాయకులు విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు శతవిధాలా ప్రయత్నించారు. పాప ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో తల్లిదండ్రులు ముందుగా వైద్యంపైనే దృష్టి పెట్టారు.ఇదే అదనుగా తీసుకున్న కొందరు వ్యక్తులు కేసు నమోదు కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి .

- ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి

సాధారణంగా పైనుంచి పడిపోయిన ఘటనలు గానీ ఉద్దేశ్య పూర్వకంగా దాడి జరిగినప్పుడు గానీ ( మెడికో , లీగల్ కేసులు, ఎం ఎల్ సి) వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి. కానీ అలా చేస్తే ప్రభుత్వ వైద్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తారు, తద్వారా కేసు పక్కాగా నమోదు అవుతుంది. దీన్ని నివారించడానికే, అత్యవసర వైద్యం పేరుతో పక్కా ప్రణాళికతో బాలికను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు స్పష్టమవుతోంది. మెడికల్ రిపోర్టులను తారుమారు చేయడానికి లేదా డాక్టర్లను మేనేజ్ చేసి 'ప్రమాదవశాత్తు పడిపోయింది' అని క్రియేట్ చేయడానికి ఈ ఎత్తుగడ వేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.అంతే కాకుండా "రూ. 20 లక్షలు ఇప్పిస్తాం, సైలెంట్ గా కేసు ఉపసంహరించుకోండి అంటూ కొందరు వ్యక్తులు బాధితురాలి తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

### - నిందితుడికి మద్దతుగా అధికార పార్టీ నేతలు -- ఎందుకంత ప్రేమ

నిందితుడు గత ప్రభుత్వంలో ఉన్న బిఆర్ ఎస్ పార్టీకి చెందినవాడైనప్పటికీ, ప్రస్తుత అధికార పార్టీ నేతలు అతనికి అండగా నిలవడం వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపార సంబంధాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాజకీయ నాయకుల మధ్య పైకి పార్టీల రంగులు ఉన్నా, చీకటి వ్యాపారాల్లో వారికి ఒకరికొకరు సహకరించుకునే ఒప్పందాలు ఉంటాయని స్థానికులు విమర్శిస్తున్నారు. డబ్బు,పలుకుబడి ముందు పార్టీ సిద్ధాంతాలు పక్కకు పోయాయని ఈ ఘటన నిరూపిస్తోంది.ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు అధికార పార్టీకి చెందిన ముగ్గురు మాజీ కార్పొరేటర్లు ఏకంగా పోలీసులతోనే బేరసారాలకు దిగడం విశేషం,అంతేకాకుండా జూన్ 8వ తేదీ సాయంత్రం 6:00 గంటల నుంచి 8:00 గంటల వరకు నేరుగాటూ టౌన్ పోలీస్ స్టేషన్‌లోనే బైఠాయించి, నిందితుడిపై కేసు నమోదు చేయొద్దంటూ పోలీసులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.

### - రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని టూటౌన్ సీఐ నిజాయితీ

అధికార పార్టీ మాజీ కార్పొరేటర్ పోలీస్ స్టేషన్‌లో కూర్చుని రాజకీయంగా ఎంత ఒత్తిడి చేసినా, బెదిరింపులకు గురిచేసినా ఖమ్మం టూ టౌన్ సీఐ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. చట్టం ముందు అంతా సమానులే అని నిరూపిస్తూ, రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి నిందితుడిపై కఠినమైన పోక్సో, హత్యాయత్నం తదితర నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.దీంతో సీఐ చూపించిన నిజాయితీ పట్ల స్థానిక ప్రజల్లో నుండి హర్షతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### - అధైర్యపడకండి.. నేనున్నా బాధిత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా

ఖమ్మం రాపర్తినగర్లో మైనర్ బాలికపై జరిగిన అమానుష ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర స్పందించారు.ముక్కు పచ్చలారని చిన్నారిపైఘతుకానికి పాల్పడిన మానవ మృగాన్ని చట్టపరంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.బాధిత బాలిక తల్లిదండ్రులు తన నియోజకవర్గానికి చెందిన వారు కావడంతో బాలిక తండ్రితో ఆయన ఫోన్లో మాట్లాడారు."ముందు పాప ప్రాణాలు మనకు ముఖ్యం,అధైర్యపడకండి.. నేనున్నా" అని ధైర్యం చెప్పారు. బాలికకు మెరుగైన వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

### - భగ్గుమంటున్న మహిళా సంఘాలు

మైనర్ బాలికపై హత్యాచారానికి పాల్పడి, సాక్ష్యాలు లేకుండా చేయడానికి పైనుంచి కిందకు తోసేసిన ఒక మానవ మృగాన్ని కాపాడేందుకు ప్రయత్నించిన అధికార పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ తీరుపై మహిళా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.నిందితుడిని కఠినంగా శిక్షించాలని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అలాగే, నిందితుడికి సహకరించి, బాధితులను ప్రలోభపెట్టాలని చూసిన మాజీ కార్పొరేటర్‌పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

# క్యారమ్స్ పోటీల్లో సత్తాచాటిన కందుల శ్రీకృష్ణ

ఖమ్మం జిల్లా, జూన్ 10 (జర్నలిస్ట్ ఫైల్) : క్యారమ్స్ కోచింగ్ సెంటర్ అసోసియేషన్ అధినేత కూచిపూడి శ్రీనివాస్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా,ఉమ్మడి నల్గొండ జిల్లా క్యారమ్ నిర్వహించారు.అందులో భాగంగా పురుషుల సింగిల్,పురుషుల డబుల్స్,సీనియర్ సిటిజన్స్ డబుల్స్ వంటి మూడు రకాలు జరుపగా అందులో పురుషుల సింగిల్స్ లో ఫస్ట్ ప్రైజ్ బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కందుల శ్రీకృష్ణ ప్రథమ బహుమతి పొందారు.అదే విధంగా పై పురుషుల డబుల్స్ ఈవెంట్లో ప్రథమ బహుమతి కందుల శ్రీకృష్ణ,సంజయ్ గెలుపొందారు.ఈ సందర్భంగా కందుల శ్రీకృష్ణ మాట్లాడుతూ..క్యారమ్ అనేది మైండ్ గేమ్ స్కిల్ గేమ్ దీనిలో ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువ కనుక యువత తమ ప్రతిభ చూపించాలని,అన్నీ విధాలుగా అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.



# గౌస్ పై హత్యాయత్నం, ఫోక్స్ కేసులు నమోదు : రమణమూర్తి

ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఈనెల 6 న ఖమ్మం నగరంలో ఒక మైనర్ బాధితురాలి పై అత్యాచార యత్నం చేసి బిల్డింగ్ పై నుండి కిందకు తోసాడు అని, నిన్న రాత్రి బాధితిరాలు తండ్రి ఖమ్మం టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు ఇవ్వగా హత్యయత్నం, పొక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించి బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి, వైద్య పరీక్షలు చేయించడం జరిగింది. ప్రస్తుతం సేకరించిన ఆధారాల ప్రకారంగా ఈ కేసులోని నిందుతుడు ఎం డి గౌస్, (57) సం.లు, కార్ డ్రైవర్, నివాసం:రాపర్తి నగర్, జి ప్రైడ్ అపార్ట్ మెంట్, ఖమ్మం అను అతన్ని కేసు నమోదు అయిన 24 గంటల లోపు అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్ట్ నందు హాజరు పర్చనైనది. ప్రస్తుతం కేసు విచారణ లో ఉన్నందున, మిగిలిన వివరాలు పూర్తి దర్యాప్తు అనంతరం తెలియపర్చగలము. ఈ సంఘటన పై పోలీస్ వారు కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కేసు లో బాధితురాలు అయిన బాలిక యొక్క ఫోటో లను గాని, పేరు వివరాలను గాని బహిర్గత పర్చుతూ సోషల్ మీడియా లో ప్రచారం చేస్తే, ఫోక్సో యాక్ట్ ,బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారంగా కేసులు నమోదు చేస్తాం అని ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి హెచ్చరించారు.



## అమరావతి పెరేడ్ గ్రౌండ్స్‌లో యోగా కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు



○ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** అమరావతి పెరేడ్ గ్రౌండ్స్‌లో జూన్ 21న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, యోగా గురువులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వేలాది మంది యోగా సాధకులు పాల్గొననున్న నేపథ్యంలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సేవలు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.
యోగ సాధన ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమ వేదిక, యోగ సాధన ఏర్పాట్లు, సిబ్బంది నియామకం వంటి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ కె. మయూర్ అశోక్, డీఆర్వో షేక్ ఖాజావలి, ఆర్డీఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పిడుగు హరిప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు



○ కేక్ కటింగ్ పండ్లు పంపిణీ

○ పాల్గొన్న గంజి చిరంజీవి, కంకణాల శంకర్

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ శాసన మండల సభ్యులు ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ జనసేన పార్టీ నాయకులు గంజి చిరంజీవి, పార్టీ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో హరిప్రసాద్ చేత కేక్ కట్ చేయించారు. అనంతరం చినకాకానిలోని ఫైన్ ఆనంద శరణాలయంలో పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. హరి ప్రసాద్ కు శాలువా కప్పి, పూల బొకే అందజేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంజి చిరంజీవి, కంకణాల శంకర్ లు మాట్లాడుతూ, పిడుగు హరిప్రసాద్ ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ, సంతోషాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు.

## అంబేద్కర్ నగర్ వాసులు నీటి సమస్యతో అవస్థలు



**బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్):** బ్రహ్మంగారి మఠం మండలం స్థానిక అంబేద్కర్ నగర్ లో గత 7 రోజులుగా మోటార్ చెడిపోయి నీరు లేక కలని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు కాలనీ ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోగా ఎలాంటి స్పందన లేదు. మోటర్ చెడిపోయిన ప్రతి సారి నెలల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి కాలనీలో ఉంది. ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి అంబేద్కర్ నగర్ లో నీటి కష్టాలు తీర్చాలని లేనిపక్షంలో ప్రజలందరిని కలుపుకొని ఫీణా కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ అధికారులను హెచ్చరించారు.

## భాష్యం రామకృష్ణకు రాజ్యసభ అవకాశం దక్కడం శుభపరిణామం

○ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవ చేసిన భాష్యం రామకృష్ణకు రాజ్యసభ అవకాశం దక్కడం శుభపరిణామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, గళ్ళా రామచంద్రరావులు రాజ్యసభ అభ్యర్థి భాష్యం రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... భాష్యం రామకృష్ణ గారు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్నో సంవత్సరాలుగా అండగా నిలుస్తూ వచ్చారని పేర్కొన్నారు. "నేను ఉన్నాను" అనే భరోసాను ప్రతి సందర్భంలోనూ కల్పిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.
తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని, విధేయతను, సేవలను గుర్తించిన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో భాష్యం రామకృష్ణకి రాజ్యసభ అవకాశం కల్పించడం అత్యంత శుభపరిణామమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే వారికి తగిన గౌరవం, బాధ్యతలు లభిస్తాయని భాష్యం రామకృష్ణ ఎంపిక మరోసారి నిరూపించిందని అన్నారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగిందని, అది పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు.
భాష్యం రామకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేయడానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ క్యాడర్ మొత్తం తరలివచ్చడం సంతోషకర విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణుల తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఆయనకు ఉంటాయని హామీ ఇచ్చారు.

## మంత్రి లోకేష్ చొరవతో చిరు వ్యాపారులకు టిఫిన్, తోపుడు బండ్ల పంపిణీ

○ ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యం

○ లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం నింపిన బండ్ల పంపిణీ



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి పేర్కొన్నారు. బుధవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో టిఫిన్ బండి, తోపుడు బండ్లను లబ్ధిదారులకు కనికళ్ళ చిరంజీవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనికళ్ళ చిరంజీవి మాట్లాడుతూ చిరు వ్యాపారులు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ప్రభుత్వం వివిధ స్వయం ఉపాధి పథకాల ద్వారా సహకారం అందిస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో వెనిగళ్ళ విజయలక్ష్మికి టిఫిన్ బండి, తన్నీరు అంజమ్మకు తోపుడు బండిని అందజేసినట్లు తెలిపారు. పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికస్థితిని మరింత బలోపేతం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల టిడిపి అధ్యక్షులు పళ్ళబోతుల శ్రీనివాసరావు మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్ము సుకుమార్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ తాతకోటయ్య, గ్రామ వేణుగోపాలస్వామి ట్రస్ట్ చైర్మన్ మోతుకూరు రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్‌లో అయుష్ విభాగం ప్రారంభం

○ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అహంతం శాంతా సింగ్

○ త్వరలో స్పోర్ట్స్ , జెరియాట్రిక్ మెడిసిన్ విభాగాలు

○ ఐఐటి తిరుపతి సహకారంతో బయోటెక్నాలజీ విభాగం అందుబాటులోకి



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి ఎయిమ్స్‌లో ఆయుష్ విభాగాన్ని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతం శాంతా సింగ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతా సింగ్ మాట్లాడుతూ ఎయిమ్స్ మంగళగిరిలో ఆయుష్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, త్వరలో యోగా, సిద్ధ విభాగాలను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయుష్ విభాగంలో మరో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు త్వరలో చేరనున్నారని వెల్లడించారు. ఆయుష్ విభాగంతో మంగళగిరి ఎయిమ్స్ లో మొత్తం 44 విభాగాలు పనిచేస్తున్నాయని తెలిపారు. క్రీడాకారులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు స్పోర్ట్స్ మెడిసిన్ విభాగం, వృద్ధుల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు జెరియాట్రిక్ మెడిసిన్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అంతర్విభాగ పరిశోధన, ఆవిష్కరణ, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ఐఐటి తిరుపతి సహకారంతో ఎయిమ్స్ లో బయోటెక్నాలజీ విభాగాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

**సాంప్రదాయ చికిత్సా సేవలు అందుబాటులోకి**

ఆయుర్వేద ఫార్మసీ, పంచకర్మ సేవలను త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయుర్వేద ఆఫీసర్ డాక్టర్ ఆకుల పుష్పాంజలి వెల్లడించారు. ఆయుష్ బ్లాక్‌లో ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి విభాగాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. సాంప్రదాయ వైద్య విధానాలను ఆధునిక వైద్య సేవలతో సమన్వయం చేస్తూ రోగులకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.
దీంతో ఒకే వేదికపై మరిన్ని సాంప్రదాయ చికిత్సా సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆకాడమీక్ డీన్ దేసు రామ మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ రాజశేఖర్ మోహన్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ కల్నల్ తుమ్మ శశికాంత్, డాక్టర్ హోమియోపతి మెడికల్ ఆఫీసర్ శ్రీమంతి సన్యాల్, ఆర్థిక సలహాదారు డి. గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిని బలోపేతం చేయాలి ఇది మన అందరి బాధ్యత



○ నియోజవర్గ పరిశీలకులు అప్పసాని రాజేష్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మరియు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ తెనాలి నియోజకవర్గ కార్యాలయంలో తెనాలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పట్టణ పరిధిలోని క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు,బూత్ కన్వీనర్లు,వార్డు ఇంచార్జీలు, మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులతో నియోజవర్గ పరిశీలకులు అప్పసాని రాజేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని అన్ని స్థాయిలో భలే ఉపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకొకటిగా నెరవేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధిని పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు మహమ్మద్ కుద్దూస్, వసంతం అశోక్ వర్ధన, కేసన కోటేశ్వరరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కంచర్ల ఏడుకొండలు, జొన్నాదూల మహేష్, మల్లవరపు విజయ్, అన్నం పీన్నారావు, అక్క శెట్టి వెంకటేశ్వరరావు, పెండాల సుబ్బారావు,ముల్లపూడి వెంకట్, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు మధు కోనేరు, మహిళా నాయకురాలు కిలారి అనిత, బోయపాటి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ ఇంచార్జ్ లకు అవగాహనా సదస్సు



**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలో ప్రత్తిపాడు,పెద నంది పాడు మండలం లో మండల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు, 7 ఢ 8 క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్చార్జిలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు
సినీ,రాజకీయ, సేవా రంగాల్లో అజేయంగా ముందుకు సాగుతున్న హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుక సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బాలక్రిష్ణ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిజేశారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు ఓటర్ల జాబితా సవరణ విధానం, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, డూప్లికేట్ వివరాలను వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే ప్రతి బూత్ స్థాయిలో ఖచ్చితమైన డేటా సేకరణ, సమన్వయం మరియు బాధ్యతాయుతంగా పనిచేయవలసిన అవసరం ఉందని,ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా జాబితా అత్యంత కీలకమైనదని, ప్రతి బూత్ స్థాయిలో బి ఎల్ ఎ లు సమర్ధవంతంగా పనిచేసి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జు, బూత్ ఇన్చార్జిలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ జాబితా సవరణ పగడ్బందీగా నిర్వహించండి



○ నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహులు వెల్లడి

**మైదుకూరు (జర్నలిస్ట్ ఫైల్):** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు గారి ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మెల్యే కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (గా×=) ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో నమోదు చేయించడం తప్పులు మరియు లోపాలను గుర్తించి సరిదిద్దడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో తమ పేరును నిర్ధారించుకోవాలని సూచించారు. పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం నియోజకవర్గంలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను మరింత పటిష్టంగా అమలు చేయడానికి దోహదపడిందని నాయకులు తెలిపారు.

## నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై వేస్తే కఠిన చర్యలు : నగర కమిషనర్ మయూర్ అశోక్ హెచ్చరిక

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరంలో రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలు అడ్డగోలుగా పడేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ హెచ్చరించారు.
బుధవారం కమిషనర్ చంద్రమౌళీశ్వర నగర్, పట్టాభిపురం, కొరిటెపాడు, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, డ్రెయిన్ల పరిస్థితి, రహదారుల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాభిపురం ప్రధాన రోడ్డులోని డీఆర్ఎం ఆఫీస్ రోడ్ వద్ద నిర్మాణ వ్యర్థాలు, మట్టి, ఇతర సామగ్రి పేరుకుపోయి ఉండటాన్ని గమనించి అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.



గతంలో పలుమార్లు హెచ్చరించినప్పటికీ రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు పడకుండా చర్యలు తీసుకోవడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహించిన స్థానిక ప్లానింగ్ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సిటీ ప్లానర్‌ను ఆదేశించారు.
ప్రధాన రహదారులు, కాలనీలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బందులతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. రహదారుల వెంట ఉన్న డెబ్రిస్‌ను వెంటనే తొలగించి నిర్దేశిత ప్రదేశాలకు తరలించాలని పారిశుధ్య, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.
మట్టి, సిమెంట్, కాంక్రీట్ వ్యర్థాలు, ఇతర నిర్మాణ సామగ్రిని బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్న వారిని గుర్తించి నిబంధనల ప్రకారం భారీ జరిమానాలు విధించాలని సూచించారు. నగరంలో మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రెయిన్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, వర్షపు నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులకు సూచించారు.
వార్డుల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో ఎమినిటీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, డీఈఈలు రమేష్ బాబు, వెంకటరమణ, ఎస్ఎస్ సోమశేఖర్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వర్క్‌షాప్‌లో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

○ ఎన్డీఏ ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధిపై మండల వారీ క్యాలెండర్ సమావేశాలు

**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్):** వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయం మరియు ఫర్టిలైజర్స్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు.
ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని పేర్కొన్న చీఫ్ విప్ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. అలాగే అర్హత లేని పేర్లను



గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగేందుకు ఓటర్ల జాబితా ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమని వివరించారు.
అనంతరం ఎన్డీఏ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నిర్వహిస్తున్న మండల వారీ క్యాలెండర్ సమావేశాల గురించి చీఫ్ విప్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ నిర్ణయాలు, మౌలిక సదుపాయాల కల్పన, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధుల కోసం చేపట్టిన పథకాల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నిర్వహిస్తున్న క్యాలెండర్ సమావేశాలు పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ విజయాలను వివరించాలని పిలుపునిచ్చారు. చీఫ్ విప్ ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని పలు మండల కేంద్రాల్లో కూడా ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లు మరియు క్యాలెండర్ సమావేశాలు నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## మెడిప్లస్ స్టోర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** పట్టణంలోని చెంచుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మేడప్లస్ స్టోర్ను తెనాలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు అవసరమైన అన్ని రకాల మందులను డిస్కౌంట్స్ తో మెడిప్లస్ అందించటం శుభపరిణామం అని ఆయన తెలియజేశారు. ఇండియా మొత్తంగా మెడిప్లస్ స్టోర్స్ 6000 లోపు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో 600 పైగా మేడిప్లేస్ స్టోర్స్ ఉన్నాయని, తెనాలిలో మూడవమెడిప్లస్ స్టోర్స్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అన్ని బ్రాండెడ్ మెడిసిన్ మీద 25% డిస్కౌంట్ అలాగే మేడప్లస్ మెడిసిన్ మీద 50–80% డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో మేడప్లస్ ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజర్ బి సతీష్ కుమార్, ఏరియా మేనేజర్ ఏ.చంద్రు నాయుడు తెలుగుదేశం పార్టీకులు తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం రామకృష్ణకు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అభినందనలు



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్):** ఈ నెల 18న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో గుంటూరు నుంచి ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న ప్రముఖ విద్యావేత్త, విద్యా సేవకుడు భాష్యం రామకృష్ణను తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు కలిసి అభినందించారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఆందోళనలో ఉన్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలని, అర్హత మార్కులను తగ్గించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అవసరమైతే పార్లమెంట్‌లో చట్ట సవరణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై స్పందించిన భాష్యం రామకృష్ణ ఉపాధ్యాయుల సమస్యలను విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్తానని, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎన్.వి. జగదీష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పసల బాలస్వామి, ప్రధాన కార్యదర్శి పాలేటి జగదీష్ బాబు, కోశాధికారి శ్రీనివాస రెడ్డి, ఫణిదత్తు, జి.వి. శ్రీధర్, ఆదిశేషయ్య, బాలాజీ నాయక్, పీటర్ పాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సంస్థలపై విమర్శలు చేయడం కాంగ్రెస్‌కు తగదు: బీజేపీ



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్):** ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు సరికాదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ అన్నారు. వైఎస్ షర్మిల, కాంగ్రెస్ పార్టీకి ప్రతిసారి రాజకీయంగా ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు వ్యవస్థలపై నిందలు వేయడం అలవాటుగా మారిందని విమర్శించారు.

నామినేషన్ల పరిశీలన ఎన్నికల చట్టాలు, నిబంధనల ప్రకారమే జరుగుతుందని, అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేయడం దేశ రాజ్యాంగ వ్యవస్థలపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉందన్నారు.

ప్రజాస్వామ్యంలో నియమాలు అందరికీ సమానమని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి నిబంధనలు, జవాబుదారీతనం పాటించే ధోరణి లేదని ఆరోపించారు. గతంలో సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్న పరిస్థితులు ఇప్పుడు లేకపోవడంతో ఆ పార్టీ అసహనానికి గురవుతోందని యామిని శర్మ అన్నారు.

## ధరలు పెరిగాయి.. జీతాలు పెరగలేదు

- పీఆర్సీ -- ఐఆర్ జాప్యంపై ఉద్యోగుల ఆవేదన
- వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలి: నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అమరావతి( జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు గత మూడు సంవత్సరాలుగా పీఆర్సీ, ఐఆర్ కోసం ఎదురుచూస్తున్నారని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు తెలిపారు.

నిత్యావసర వస్తువుల ధరలు, విద్య, వైద్య ఖర్చులు భారీగా పెరిగిన సమయంలో వేతన సవరణలో జరుగుతున్న జాప్యం ఉద్యోగ కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతోందని పేర్కొన్నారు. పీఆర్సీ ఆలస్యం వల్ల ఉద్యోగులు వేతన ప్రయోజనాలతో పాటు డీఏ, పీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ వంటి పదవీ విరమణ ప్రయోజనాల్లోనూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించి, నూతన పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రజా సేవల నాణ్యత పరస్పరం అనుసంధానమై ఉన్నాయని పేర్కొన్నారు.

ఉద్యోగులు బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుందని, ఉద్యోగులు సంతృప్తిగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.

# తోతాపురి రైతు సంక్షేమం ఓర్వలేకనే విష ప్రచారం

- అబద్ధాల రాతలతో రైతులను భయపెట్టాలని చూస్తున్నారు
- జగన్ హయాంలో దోపిడీ... చంద్రబాబు హయాంలో గిట్టుబాటు ధర
- తోతాపురి రైతులపై వైసీపీ కుట్రలను తిప్పికొడతాం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తోతాపురి మామిడి రైతుల కష్టాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూస్తున్న వైసీపీ మాఫియా దౌర్భాగ్యపు కుట్రలను రాష్ట్ర ప్రజలు, రైతులు గమనిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతన్నకు అండగా నిలిచి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే, వాటిని జీర్ణించుకోలేక వైసీపీ అనుబంధ మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా అసత్య ప్రచారాలకు తెరలేపడం దురదృష్టకరమన్నారు. తోతాపురి మామిడి సాగుపై వైసీపీ పార్టీ అనుకూల పత్రిక ప్రచురించిన కథనం పూర్తిగా వాస్తవాలకు విరుద్ధమని, రైతుల్లో భయాందోళనలు సృష్టించేందుకు రాజకీయ కక్షతో అల్లిన అబద్ధాల పుట్ట అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా గత ఏడాది తోతాపురి దిగుబడులు రికార్డు స్థాయిలో పెరిగినా, అంతర్జాతీయ మార్కెట్‌లో ఒడిదొడుకులు ఉన్నప్పటికీ రైతు నష్టపోకూడదనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేసి, ప్రతి కిలో తోతాపురి మామిడిపై రూ.4 సబ్సిడీ ప్రకటించి, ఫ్యాక్టరీల ద్వారా రూ.8 కొనుగోలు ధర లభించేలా చర్యలు తీసుకోని, రైతుకు మొత్తం రూ.12 గిట్టుబాటు ధర అందేలా చేసి, రూ.190 కోట్ల పరిహారం అందించామని వివరించారు.

రాష్ట్రంలో తోతాపురి మామిడి ప్రధానంగా చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో సాగవుతోందని మంత్రి తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా కలెక్టర్లు, తోతాపురి గుజ్జు, బాట్లింగ్ పరిశ్రమల యాజమాన్యాలతో ప్రభుత్వం పలుమార్లు సమీక్షలు నిర్వహించిందన్నారు. రైతుల వద్ద నుంచే నేరుగా పండ్లు కొనుగోలు చేయాలని, రైతులకు తగిన ధర చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. రైతులు పూర్తిగా పండిన పండ్లను మాత్రమే కోయాలని, క్యూ లైన్ల సమస్య తలెత్తకుండా దశలవారీగా ప్రాసెసింగ్ యూనిట్లకు తరలించాలని రైతు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జీలు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఉద్యాన శాఖ ప్రత్యేక కరపత్రాలు ప్రచురించి రైతులకు అవసరమైన సూచనలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం 31 గుజ్జు పరిశ్రమలు కొనుగోళ్లు ప్రారంభించాయని, జూన్ 9 నాటికి 62,404 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని రైతుల నుంచి కొనుగోలు చేశాయని తెలిపారు. రైతు నష్టపోకుండా నిలబెట్టడం ప్రభుత్వ బాధ్యతగా భావించామని స్పష్టం చేశారు. రైతుల్లో అలజడి సృష్టించి, వారి కష్టాన్ని రాజకీయ లబ్ధికి ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతోనే వైసీపీ ఈ ఫేక్ రాజకీయాలకు తెరలేపిందన్నారు. ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**వైసీపీ నేతల సిండికేట్ దోపిడీని కప్పిపుచ్చుకునేందుకే డ్రామాలు :** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. వైసీపీ నేతలకు చెందిన పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా మారి రైతుల శ్రమను దోచుకున్నాయని ఆరోపించారు. కిలో రూ.8 ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టంగా సూచించినప్పటికీ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి చెందిన న్యూ= ఖీశీశీం, ప్రకాష్ రెడ్డికి చెందిన జ+= ఖీశీశీం సంస్థలు రైతులకు కేవలం రూ.3 మాత్రమే చెల్లిస్తున్నాయని ఆరోపించారు. టాసా, సన్నిధి వంటి సంస్థలతో కలిసి తక్కువ ధరలకు కొనుగోళ్లు చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారని విమర్శించారు.

**వైసీపీ ఐదేళ్ల దగా ...కూటమి ప్రభుత్వ రెండేళ్ల భరోసా :** వైసీపీ ఐదేళ్ల పాలనలో మద్దతు ధరల కోసం కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, మామిడి ధర కిలో రూ.4కి పడిపోయినా రైతులను పట్టించుకోలేదని అచ్చెన్నాయుడు విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే మామిడి, పొగాకు, కోకో, కాఫీ, మిర్చి, టమాటా, ఉల్లి రైతులకు మద్దతు ధరల రూపంలో రూ.1,200 కోట్లు అందించి రైతులకు అండగా నిలిచిందన్నారు.

**ఢిల్లీని కదిలించిన చంద్రబాబు చొరవ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తోతాపురి మామిడికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ వర్తించేలా చేయగలిగారని అచ్చెన్నాయుడు తెలిపారు. అదేవిధంగా మ్యాంగో పల్ప్‌పై 12 శాతం జీఎస్టీ తొలగించాలని, ఫ్రూట్ జ్యూస్‌లపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు.

**రికార్డు స్థాయిలో కొనుగోళ్లు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50,922 మంది రైతుల నుంచి 3,08,261 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. చిత్తూరులో 1.65 లక్షల టన్నులు, తిరుపతిలో 45 వేల టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 టన్నులు కొనుగోలు చేశామని చెప్పారు. మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేశామన్నారు.

మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసి కొనుగోళ్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నామని, పార్లే ఆగ్రో, కోకాకోలా, పెప్సీ వంటి సంస్థలతో చర్చలు జరిపి రైతుల నుంచి నేరుగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వైసిపి మానస పత్రిక ఎన్ని కథనాలు రాసినా, వైసీపీ ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, రైతులు నిజాలను గుర్తిస్తున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## పీఆర్సీ కమిషనర్ నియమించాలి.. ఐఆర్ ప్రకటించాలి

- ఉద్యోగుల ప్రయోజనాల కోసం పోరాటానికి సిద్ధం: ఏపీ జేఏసీ అమరావతి ఎన్‌టీఆర్ జిల్లా



**విజయవాడ, ( జర్నలిస్ట్ ఫైల్):** ఉద్యోగుల ప్రయోజనాలే తమ ప్రాధాన్యమని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఏపీ జేఏసీ అమరావతి ఎన్‌టీఆర్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలు, ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ, వెంటనే 12వ పీఆర్సీ కమిషనర్‌ను నియమించి మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని డిమాండ్ చేశారు.

విజయవాడ రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పీఆర్సీ జాప్యంపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. 2023 జూలై 1 నుంచి అమలు కావాల్సిన పీఆర్సీ ప్రయోజనాలు ఇప్పటికీ అందక ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని జిల్లా చైర్మన్ బత్తిన రామకృష్ణ తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కార్యవర్గం ప్రకటించే కార్యాచరణకు మద్దతు ఇస్తామని తెలిపారు.

సెక్రటరీ జనరల్ వై.ఎస్.రావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పే రివిజన్ చేపట్టాలని, డీఏ, పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం రోడ్‌మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

మహిళా ఉద్యోగుల సమస్యలపై స్పందించిన నాయకులు చైల్డ్ కేర్ లీవ్‌ను రెండేళ్లకు పెంచాలని కోరారు. సమావేశంలో పీఆర్సీ కమిషనర్ నియామకం, ఐఆర్ ప్రకటన, ఉద్యోగుల హామీల అమలు, డీఏ బకాయిల చెల్లింపు తదితర అంశాలపై తీర్మానాలు చేశారు.

ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, మహిళా విభాగం చైర్పర్సన్ పారే లక్ష్మి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, సిటీ విభాగం చైర్మన్ రవి ప్రసాద్, జనరల్ సెక్రటరీ శంకరరావు, చైర్పర్సన్ సీతామహాలక్ష్మీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల డిమాండ్



**విశాఖపట్నం( జర్నలిస్ట్ ఫైల్):** విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జూన్ 8న జరిగిన ఘోర ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు పేర్కొన్నాయి. ఈ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం, క్షతగాత్రులకు రూ.50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశాయి.

విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఏఐయూటీయూసీ, ఐఎఫ్‌టీయూ తదితర కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రమాదంపై రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని, భద్రతా ఆడిట్ నిర్వహించాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

భద్రతా ప్రమాణాలు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్లు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. పొదుపు పేరుతో అవసరమైన విడిభాగాలు అందించకపోవడం, పాత యంత్రాలతోనే ఉత్పత్తి కొనసాగించడం, కార్మికుల కొరత వల్ల పని భారం పెరగడం ప్రమాదానికి కారణాలుగా పేర్కొన్నారు.

ప్రమాద సమయంలో ప్రాణాలకు తెగించి తోటి కార్మికులను రక్షించిన కార్మికులను సంఘాలు అభినందించాయి. సీఐటీయూ విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.ఎం.శ్రీనివాసరావు తదితరులు మంటల మధ్య ధైర్యంగా వ్యవహరించి పలువురు కార్మికులను కాపాడారని తెలిపారు.

స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరిచే చర్యలను ఆపాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాంట్ భద్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు.

## స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలకు బీజేపీ మాధవ్ పరామర్శ





**విశాఖపట్నం( జర్నలిస్ట్ ఫైల్):** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన బాధితుల కుటుంబాలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ బుధవారం పరామర్శించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనంతరం స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో గాయపడిన వారిని షీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో 'అమ్మ పేరు మీద ఒక మొక్క' కార్యక్రమం



- గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మొక్కలు నాటిన నేతలు

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు ఈస్ట్ 14వ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 'అమ్మ పేరు మీద ఒక మొక్క' కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మలిశెట్టి పవన్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తపేట చిన్న ఆంజనేయ స్వామి దేవస్థానం, జైన్ మందిర ప్రాంగణం, రేణుక నేత్రాలయం ఎదురుగా ఉన్న ముప్పిరిశెట్టి వారి వీధిలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జూపూడి రంగరాజు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు చేశారు.

ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా మాతృభూమి, ప్రకృతికి సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ పండ్ల మొక్కలు నాటడం ద్వారా పక్షులు, జీవరాశుల సంరక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు శనక్కాయల రాధామాధవి మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## మోదీ 12 ఏళ్ల పాలన సందర్భంగా పెనమలూరులో ప్రత్యేక పూజలు



- దేశ అభివృద్ధికి ప్రధాని మోదీ నాయకత్వం దిశానిర్దేశం : బీజేపీ నేతలు

**పెనమలూరు(జర్నలిస్ట్ ఫైల్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పెనమలూరు రామాలయం (చిన్న దేవాలయం)లో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్, కృష్ణా జిల్లా బీజేపీ అధ్యక్షుడు తాతినేని శ్రీరాం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. గత 12 ఏళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ రంగ విస్తరణ, సంక్షేమ పథకాల అమలులో అనేక కీలక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ట పెరగడానికి మోదీ నాయకత్వం దోహదపడిందన్నారు.

కృష్ణా జిల్లా బీజేపీ అధ్యక్షుడు తాతినేని శ్రీరాం మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో మోదీ ప్రభుత్వం దేశ సేవలో సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తోందన్నారు.

పేదలు, రైతులు, మహిళలు, యువత అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467